# ప్రభాత సమాచారం

https: epaper. prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ గురువారం | 6 నవంబర్ 2025 | ■ 12 పేజీలు




## దీపోత్సవం.. జ్వాలాతోరణం

- శివ నామస్మరణతో మార్మోగిన ఆలయాలు
- ఉదయం నుంచే కొనసాగిన భక్తుల రద్దీ
- స్వామికి పంచామృతాలతో రుద్రాభిషేకం
- ఉసిరికి దీపాలు వెలిగించిన మహిళలు
- భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు
- పలువురు ప్రముఖుల ప్రత్యేక పూజలు
- బాసర గోదావరి వద్ద 'జ్వాలాతోరణం'
- భక్తజన సంద్రంగా గూడెం గుట్ట
- సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు



- ఎకరాకు ఏడు క్వింటాళ్లే
- పంట కొనుగోళ్లలో కుదింపు
- ఏడు క్వింటాళ్లు మించితే ధ్రువీకరణ
- సరికొత్త నిబంధనతో ఇబ్బందులు
- దిగుబడి అంచనాల తగ్గింపుతో నష్టం..
- కేంద్ర ప్రభుత్వ తీరుపై రైతుల ఆగ్రహం
- కపాస్ కిసాన్ యాప్‌తో ఇబ్బందులు
- పూటకో నిబంధనతో రైతులకు తప్పని తిప్పలు

11

కొనేది ఎకరాకు ఏడే

# పత్తి కొనుగోళ్లలో.. సీసీఐ మెలిక

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

పత్తి రైతుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. అతివృష్టి, అనావృష్టిని తట్టుకొని పంటను కాపాడుకున్న పత్తి అమ్ముకోవడానికి ఇబ్బందులు తప్పడం లేదు. జిల్లాలో పత్తి రైతులు అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షాలకు నష్టాన్ని చవిచూడగా, పంట చేతికొచ్చే దశలో మొంథా తుఫాన్ కూడా కలవరపెట్టి పోయింది. మిగిలిన పత్తి దిగుబడిపై ఆశలు పెంచుకున్న రైతులకు నిబంధనల కత్తి మెడపై వేలాడుతోంది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకుని మద్దతు ధర పొందవచ్చని ఆశపడ్డా నిరాశే మిగిలింది. సీసీఐ కొనుగోళ్లలో కొర్రీలు పెడుతుండడంతో రైతులు దళారులే దిక్కా అనే అయోమయ పరిస్థితిలో పడ్డారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) రోజుకో నిబంధనలతో రైతులను ఇబ్బందులపాలు చేస్తోంది. ఇప్పటి దాకా కపాస్ కిసాన్ యాప్‌లో నమోదైన పంటకు మాత్రమే కొంటామని మెలికపెట్టగా తాజాగా ఎకరాకు ఏడు క్వింటాళ్ల పత్తి మాత్రమే కొంటామని స్పష్టం చేసింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

8



# కదంతొక్కిన బీఆర్ఎస్

■ ఆదిలాబాద్ ఎంపీ నగేష్ ఇంటి ముట్టడి ■ మాజీ మంత్రి జోగు రామన్న అరెస్ట్ ■ రైతుల సమస్యలపై బీఆర్ఎస్ నిరసన ■ పోలీసులు కార్యకర్తలకు మధ్య తోపులాట

ఆదిలాబాద్‌లో బుధవారం బీఆర్ఎస్ చేపట్టిన నిరసన ఉద్రిక్తతకు దారి తీసింది. జిల్లాలో పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎంపీ గోడం నగేష్ ఇంటిని ముట్టడించారు. రైతుల పట్ల కేంద్రం అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా మాజీ మంత్రి జోగురామన్నతో పాటు బీఆర్ఎస్ శ్రేణులు ఎంపీ ఇంటి ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. దీంతో బారికేడ్లను తోసుకుంటూ జోగురామన్న, నేతలు ఎంపీ ఇంటి వైపు వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పోలీసులు, నేతలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

## మహిళల రక్షణకే షీ టీంలు

- బాధితులు మౌనంగా ఉండొద్దు.. ఫిర్యాదు చేయాలి
- 8712659386 నెంబర్‌కు ఫోన్ కానీ, వాట్సాప్ చేయండి
- వేధించే వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకుంటాం
- చట్టాలపై అవగాహన ఉండాలి
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



12



# సంక్షేమమే గెలిపిస్తుంది

- కాంగ్రెస్ వైపే జూబ్లీహిల్స్ ఓటర్లు
- రెండేళ్ల అభివృద్ధిని ప్రజలు గుర్తిస్తున్నారు
- పదేళ్లలో ఏం చేశారో అందరికీ తెలుసు
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమి భయంతోనే బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం
- జూబ్లీహిల్స్‌లో గెలుపు నవీన్ యాదవ్‌దే
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

రెండేళ్లలో ప్రజాప్రభుత్వం అనేక అభివృద్ధి పనులు చేసింది. పదేళ్ల రాక్షస పాలనలో నలిగిపోతున్న తెలంగాణ సంకెళ్లు తెంపింది. ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారు. సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అనుభవిస్తున్నారు. గులాబీ పాలనలో చేసిన అప్పులు చెల్లిస్తూనే, సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన హామీలను నెరవేరుస్తోందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డ డివిజన్‌లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి ఓటర్లను కలిసి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.



## జిన్నింగ్ మిల్లుల నిరవధిక సమ్మె వాయిదా

- నేటి నుంచి యథావిధిగా కొనుగోళ్లు..
- మంత్రితో జిన్నింగ్ వ్యాపారుల చర్చలు..
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

## గూడెం గుట్టపై కార్తీక పౌర్ణమి పరవశం

- స్వామి దర్శనానికి వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- సామూహిక సత్యనారాయణస్వామి వత్రాలు
- 450 మంది అయ్యప్ప స్వాముల మాలాధారణ






## ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు
# మెరుగైన వైద్య సేవలందించాలి

- నవజాత శిశు మరణాలపై సమగ్ర విశ్లేషణ జరపాలి
- పోషకాహార లోపం, గర్భధారణ సమయంలో అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలి
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధికారులు ఆదేశించారు. ఈ మేరకు ఆయన బుధవారం క్యాంపు కార్యాలయంలో ఆరోగ్య శాఖ, వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణాలతో పాటు గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉట్నూర్, బోథ్, బేల, గాదిగూడ వంటి దూర ప్రాంతాల మహిళలు, ముఖ్యంగా గర్భిణీలు మెరుగైన వైద్య సేవల కోసం రిమ్స్ ఆసుపత్రికి తరలించే సౌకర్యం కల్పించాలని సూచించారు. జిల్లాలో ఐరన్ లోప అనీమియాతో బాధపడుతున్న మహిళలకు ప్రత్యేక వైద్యపరీక్షలు, చికిత్సలు అందించాలని సూచిస్తూ, ఈ కార్యక్రమంపై ఆశా, ఏఎన్ఎమ్, అంగన్‌వాడీ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే జిల్లాలో నమోదైన నవజాత శిశు మరణాలపై సమగ్ర విశ్లేషణ జరపాలని ఆయన సూచించారు. తల్లుల పోషకాహారం లోపం, గర్భధారణ సమయంలో అవసరమైన వైద్యపరీక్షలు చేయించుకోకపోవడం, ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు సమయానికి చికిత్స అందకపోవడం వంటి కారణాల వల్ల తక్కువ బరువుతో పుట్టిన శిశువుల సంఖ్య పెరుగుతోందని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. వైద్య, శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించిన కలెక్టర్, ప్రతి పీహెచ్‌సీ, సబ్‌సెంటర్ స్థాయిలో తల్లుల ఆరోగ్య స్థితి, హీమోగ్లోబిన్ స్థాయిలు, ఆహారపు అలవాట్లు, ఐరన్ ఫోలిక్ యాసిడ్ వాడకం, పోషకాహార పంపిణీ వంటి అంశాలను సమీక్షించి హై రిస్క్ కేసుల జాబితా సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి గర్భిణీ తల్లిని గుర్తించి, సమయానికి వైద్యపరీక్షలు చేయించుకోవడం, సరైన పోషకాహారం అందించడం వంటి విషయాల్లో సిబ్బంది చురుకుగా వ్యవహరించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని వారికి పోషకాహారం గురించి వివరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాథోడ్ నరేందర్, రిమ్స్ డైరెక్టర్ డా. జైసింగ్ రాథోడ్, వైద్యులు అనంత్ రావు, ఇతర వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## అమరవీరుల
# త్యాగాలు మరువలేనివి

**ఖానాపూర్, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
అమరవీరుల త్యాగాల పోరాటాలను మరువలేవని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నంది రామయ్య పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 1 నుంచి 7 వరకు అమరవీరుల సంస్మరణ సభలు జరుపుకోవడం భాగంగా బుధవారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరవీరుల సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారత దేశంలో వర్గపీడన, దోపిడి, కుల వ్యవస్థ, మతాలు, మూఢనమ్మకాలు, సాంఘిక రాజకీయ అసభనతలు అంతరించి పోవాలని విప్లవ ఉద్యమంలో ప్రజల కోసం పోరాడుతూ అమరవీరులైన వారి త్యాగాలను మరిచి పోలేవని ఆయన కొనియాడారు. వారి బాటలోనే విప్లవోద్యమానికి కలసికట్టుగా పోరాడాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సభ ప్రారంభానికి ముందు అమరవీరుల జ్ఞాపకార్థం కోసం మౌనం పాటిస్తూ సభను ప్రారంభించారు. సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యవర్గ సభ్యులు జక్కుల రాజన్న, మచ్చ శ్రీనివాస్, సుదర్శన్, యాదవ్, రాజన్న పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర పశువుల అక్రమ రవాణా రాకెట్ భగ్నం చేసిన పోలీసులు

- ఆదిలాబాద్- అనంతపూర్ మీదుగా కొచ్చిన్‌కు..
- ఇచ్చోడ నుంచి 16 ఎద్దులను కొనుగోలు..
- మరో మూడు ఎద్దులను చోరీ చేసిన దుండగులు
- రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద అదుపులోకి..



**నేరడిగొండ, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
అంతరాష్ట్ర పశువుల అక్రమ రవాణా రాకెట్ ను పోలీసులు భగ్నం చేశారు. ఈ ఘటన నేరడిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని గడ్చేందూర్ నివాసి ఇమ్రాన్ బాబు షేక్, ఇచ్చోడకు చెందిన మొహమ్మద్ జాకీర్‌లు అక్రమ పశువుల రవాణా రాకెట్ లో పాలుపంచుకొని అదిలాబాద్ జిల్లాలోని గ్రామాల్లో పశువులను సేకరించి మొహమ్మద్ ఇమ్రాన్‌కు చెందిన వాహనం ద్వారా అనంతపూర్ మీదుగా కొచ్చిన్‌లోని మహేంద్ర త్రిమూర్తి వద్దకు తరలించి అక్కడ ఈ ఎద్దులను ఎక్కువ ధరకు విక్రయించేవారు. వీరికి సఫాన్ హనీఫ్ సేథ్, అస్లాం, మొహబూబ్ అలీ ఖురేషి సహాయం అందించేవారు. ఇదే క్రమంలో సోమవారం మొహమ్మద్ జాకీర్, షేక్ ఇమ్రాన్‌లు ఇచ్చోడ నుంచి 16 ఎద్దులను కొనుగోలు చేసి అదనంగా మూడు ఎద్దులను దొంగలించారు. వీటిని మొహమ్మద్ ఇమ్రాన్ వాహనంలో కొచ్చిన్‌కు తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం. ఆధారంగా వారిని రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ కేసులో పాలుపంచుకున్న పదిమందిలో ఎనిమిది మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. మిగిలిన ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు ఎస్సై తెలిపారు.




# కామ్రేడ్ రాజమల్లుకు ఘన నివాళి

**దండేపల్లి, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ పిలుపుమేరకు అమరవీరుల వారోత్సవాలలో కార్యక్రమంలో బుధవారం దండేపల్లి మండలంలోని లింగాపూర్‌లో కామ్రేడ్ వేల్పుల రాజమల్లుకు ఆయన స్థూపం వద్ద ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం నిరంతరం అలుపెరుగని పోరాట కార్యక్రమాలు నివసించిన పోరాట యోధుడని కొనియాడారు పేద ప్రజల పక్షాన నిలిచిన వేల్పుల రాజమల్లు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశాడన్నారు. ఈ జెండవిష్కర్ణ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ ఉపాధ్యకులు దొండ ప్రభాకర్ సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి లాల్‌కుమార్. జిల్లా నాయకులు రెడ్డిమల్ల ప్రకాశం ఏ ఐ కె ఎస్ జిల్లా నాయకులు పిట్టల తిరుపతి. కిస్టాన్న శంకర్. నరేష్. రామన్న రవి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# బాలుడి ప్రాణం తీసిన పిల్లర్ ఆట



**ఆదిలాబాద్, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
పిల్లర్ కు తాడు కట్టి ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు పిల్లర్ బాలుడి పై పడి దుర్మరణం చెందాడు. ఈ విషాదకర ఘటన ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బేల మండలం ఇంద్రనగర్‌కు చెందిన దౌరే వీర్ (7) మంగళవారం రాత్రి ఇంటి ఆవరణలో పిల్లర్‌కు తాడు కట్టి ఆడుకుంటున్నాడు. ఈ క్రమంలోనే పిల్లర్ బాలుడిపై పడటంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. అది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే బాలుడిని రిమ్స్ కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ మేరకు బుధవారం పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కాగా బాధిత కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.


# గోదావరి వద్ద ఫైర్ సిబ్బంది గస్తీ

**దండేపల్లి, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని దండేపల్లి మండలం గూడెం గోదావరి వద్ద పవిత్ర స్నానాలు ఆచరించే భక్తుల కోసం జన్నారం ఫైర్ స్టేషన్ మేనేజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఫైర్ సిబ్బందితో రక్షణ బృందాలను ఏర్పాటు చేశారు. స్నానాలు చేయడానికి వచ్చే భక్తులు గోదావరి లోపలికి వెళ్లకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా, ప్రత్యేక ఏర్పాట్లు చేశామని శ్రీనివాస్ తెలిపారు కార్యక్రమంలో జన్నారం మండల ఫైర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## భగవాన్ నామస్మరణ చేస్తూ సన్మార్గంలో నడవాలి



**ఇంద్రవెల్లి, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
ప్రతి ఒక్కరూ భగవాన్ నామస్మరణ చేస్తూ సన్మార్గంలో నడవాలని నారాయణ మహారాజ్ ఉద్బోధించారు. బుధవారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని శాస్త్రీనగర్ హనుమాన్ ఆలయంలో కార్తీకమాస కాకడ హారతి సత్సంగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణ మహారాజ్, రాంసింగ్ మహారాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రవచనాలను బోధించారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని, దైవచింతనను అనుసరించాలన్నారు. భారతదేశం భిన్న సంస్కృతి సంప్రదాయాలకు నిలయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ సంస్కృతి, సంప్రదాయాలను



కాపాడుతూ భావితరాలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డోంగ్రే మారుతి, బాలాజీ, సంజీవ్ చామంతవార్, లక్ష్మణ్,సూర్యకాంత్ కేంద్రే, దూట రాహుల్, ఫడ్ విశ్వనాథ్, సంతోష్, సూర్యవంశీ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# రైల్వే అండర్, ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయండి

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ పట్టణంలో కొనసాగుతున్న రైల్వే అండర్ బ్రిడ్జి, ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు పాయల శంకర్‌తో కలిసి రైల్వే, రహదారులు, భవనాలు, మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలోని రైల్వే లెవల్ క్రాసింగ్‌ల వద్ద తరచూ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా ప్రాజెక్టులు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో సుమారు రూ.94 కోట్ల వ్యయంతో ఈ రెండు ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. భూసేకరణ, సాంకేతిక అనుమతులు తుది దశలో ఉన్నాయని వెల్లడించారు. డిసెంబర్‌లో పనులు ప్రారంభించి 2026 ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, రైల్వే అధికారులు మున్సిపల్, ఆర్అండ్‌బి, విద్యుత్ శాఖలతో సమన్వయం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రైల్వే బ్రిడ్జి నిర్మాణాలు ఇప్పుడు సాకారమవుతున్నాయని తెలిపారు. మొత్తం రూ.94 కోట్ల వ్యయంతో ప్రాజెక్టు పూర్తికానుందని పేర్కొన్నారు. డిసెంబర్‌లో పనులు ప్రారంభమవుతాయని, అవసరమైన భూసేకరణకు కూడా కేంద్రం నుంచే నిధులు అందనున్నాయని వివరించారు. రైతులు, విద్యార్థులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోతాయన్నారు. ప్రాజెక్టు పూర్తయితే పట్టణం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. దేశంలో మొదటిసారిగా పూర్తిగా కేంద్ర బడ్జెట్‌తో ఈ తరహా ప్రాజెక్టు నిర్మించబడటం గర్వకారణమన్నారు. సమావేశంలో రైల్వే సీనియర్ ఇంజనీర్ సాంబ శివరావు, ఆర్అండ్‌బి అధికారులు నర్సయ్య, రాజేశ్వర్, వేణు, ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజు పాల్గొన్నారు.



# అడవులను కాపాడుకోవాలి

**కామన్‌పల్లి వద్ద చెక్ గేట్‌ను ప్రారంభించిన ఎఫ్‌డీవో రామ్మోహన్**

**జన్నారం, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
అడవులను కాపాడుకుంటేనే మానవమనగడ సాధ్యమవుతుందని జన్నారం ఎండిఓ రామ్మోహన్ అన్నారు. బుధవారం జన్నారం అటవీ డివిజన్ పరిధిలోని కామన్‌పల్లి గ్రామం కడెం ప్రధాన కాలువ వద్ద అటవీ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చెక్కు గేటును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కవ్వాల్ గ్రామం నుంచి అక్రమ కలప తరలిపోకుండా ఈ చెక్ గేట్‌ను ఏర్పాటు చేశామన్నారు. అనంతరం కామన్‌పల్లి గ్రామ ప్రజలకు అడవుల సంరక్షణ జంతు సంరక్షణపై అవగాహన కలిగించారు. అడవులు విరివిగా ఉంటేనే అందులో జంతు జీవరాసులు క్షేమంగా ఉంటాయన్నారు.. అడవులలో వన్య మృగాలు వన్య ప్రాణులు జంతువులు ఉంటేనే జీవవైవిధ్యం కొనసాగుతుందన్నారు. అడవులు జంతువుల సంరక్షణ అందరి బాధ్యత కావాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముజాఫర్ ఆలీ ఖాన్, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మొహమ్మద్ రియాజుద్దీన్ కామన్పల్లి మాజీ సర్పంచ్ పేరం శ్రీనివాస్, దేవుని గూడా మాజీ సర్పంచ్ గవ్వల శ్రీకాంత్, ఇందన్‌పల్లి ఎఫ్ఆర్వో లక్ష్మీనారాయణ, జన్నారం ఇన్ చార్జి రేంజ్ అధికారి మమత, భరత్ నాయక్ ఇతర అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోటీల్లో గురుకుల విద్యార్థులు

**లక్షెట్టిపేట, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచి జాతీయ స్థాయికి ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ రామా కళ్యాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రమా కళ్యాణి మాట్లాడుతూ... మహబూబాద్ జిల్లా నెల్లికుదురులో నిర్వహించిన రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో లక్షెట్టిపేట గురుకుల నుంచి జమిడి ప్రవళిక అనే విద్యార్థిని 44వ జూనియర్ విభాగంలో అద్భుత ప్రదర్శన కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. నవంబర్ వరకు ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో జరగబోయే జాతీయ షూటింగ్ బాల్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించనున్నారని అన్నారు. ఈ విద్యా



ర్థినికి శిక్షణ ఇచ్చి ప్రొత్సహించిన రమాదేవి, సి. హెచ్.మమతలను ప్రిన్సిపాల్ అభినందించారు. తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించడం జిల్లాకే గర్వకారణమన్నారు. జాతీయ స్థాయిలో కూడా రాణించి మంచి పేరు తీసుకురావాలన్నారు.

# భక్త జనసంద్రమైన బుగ్గ ఆలయం



**బెల్లంపల్లి, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి మండలంలోని కన్నాల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవ స్థానంలో బుధవారం కార్తీక పౌర్ణమి వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. ఉదయం 5 గంటల నుంచి భక్తులు బుగ్గ శివాలయానికి పోటెత్తారు. అశేషంగా తరలివచ్చిన భక్తులతో బుగ్గ ప్రాంతం సందడిగా మారింది. మహిళలు పెద్ద ఎత్తున కోనేటి స్నానాలు ఆచరించారు. దేవస్థానం ఎదురుగా గల శివలింగం, నందీశ్వర విగ్రహాల వద్ద మహిళలు భారీగా కార్తీక ఉసిరిక దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజరాజేశ్వరునికి పలు రకాల నైవేద్యాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. శివ సత్తెల పూనకాలతో ఆలయ ప్రాంగణమంతా మారుమోగింది. దేవాదాయ శాఖ అధికారులు సులభ, ప్రత్యేక దర్శన సౌకర్యాలను కల్పించారు. అర్చకులు సతీష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు జరిపించారు. భక్తాంజనేయ, నాగులమ్మ దేవాలయాలు భక్తులతో కిక్కిరిశాయి. అశేషంగా తరలివచ్చిన భక్త జనం కోసం దాతలు అన్నదానం చేశారు. దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్, అన్నదాన ట్రస్ట్ చైర్మన్ మాసాడి శ్రీదేవి శ్రీరాములు దంపతులు కార్తీక పౌర్ణమి ఏర్పాట్లను పర్యవేక్షించారు.



# స్మశాన వాటికలో కలప..!

**జన్నారం, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
విశ్వసనీయ సమాచారం ఆధారంగా, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్, నహీదా బేస్ క్యాంప్ వాచర్‌తో కలిసి తపాల్‌పూర్ గ్రామంలో తనిఖీ నిర్వహించారు. తనిఖీ సందర్భంగా శ్మశానవాటికలో తాళం వేసి ఉన్న గదిని తెరిచి చూడగా, లోపల ఒక కలప దుంగ దొరికిందని ఎఫ్ఆర్ఓ సుష్మ రావు తెలిపారు. దొరికిన కలపను స్వాధీనం చేసుకొని రేంజ్‌కు తరలించడం జరిగిందన్నారు. స్వాధీనం చేసుకున్న కలప విలువ రూ. 6,466 ఉంటుందన్నారు.

# ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



**జన్నారం, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
కవ్వాల్ టైగర్‌జోన్ జన్నారం అటవీ డివిజన్ ఇందన్‌పల్లి రేంజ్ పరిధిలోని మురిమడుగు బీట్ అడవులలో నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఇందన్పల్లి ఎఫ్ఆర్ఓ, లక్ష్మీనారాయణ ఎఫ్ఎస్ఓ రవి తెలిపారు. పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లను ఇంధన్ పల్లి రేంజ్‌కు తరలించామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలోని అడవులలో నుంచి అక్రమంగా ఇసుక తరలించిన, కలప తలలించిన, వన్యమృగాలను వేటాడిన, చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మురి మడుగు ఎఫ్బి ఓ రాజేశ్వర్ బేస్ క్యాంపస్ సిబ్బంది పాల్గొన్నారు.

**అదనపు సోయ కొనుగోలు**

# కేంద్రాలు మంజూరు

**కుభీర్, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
మండలంలో కుభీర్‌తో పాటు మరో మూడు సోయ కొనుగోలు కేంద్రాలు మంజూరైనట్టు అధికారుల నుంచి ఆదేశాలు వెలుబడ్డాయి. చాత, పల్సి, మాలేగాం, గ్రామల్లో కొనుగోలు సెంటర్లలో నిర్వహించనున్నారు. ఈనెల 1న కుభీర్ ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో టోకెన్లు పొందడానికివందల సంఖ్యలో రైతులు ఒకేసారి తరలి రావడం తోపులాట జరిగింది. పలువురు మహిళా రైతులకు గాయాలయ్యాయి. టోకెన్ పొందడానికే ఇన్ని తంటాలు పడాల్సి వచ్చింది. పంట మార్కెట్‌లో అమ్ముకోవాలంటే నెలల తరబడి వేచి ఉండాల్సి వస్తుందోనని ఆందోళనకు లోనయ్యారు. డిసెంబర్ నెల చివరి వరకు కూపన్లపై తేదీలను రాసిచ్చారు. అదనపు కేంద్రాలు మంజూరుతో ఇబ్బందులు తీరనున్నాయి.

# 'ఉపాధి' కూలీలకు ఇందిరమ్మ భరోసా పథకాన్ని అమలు చేయాలి

**జిల్లా ప్రధాన కార్యదర్శి కనికరం అశోక్**



**జన్నారం, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
జాతీయ ఉపాధి హామీ కూలీలకు ఇందిరమ్మ భరోసా పథకాన్ని అమలు చేయాలని మంచిర్యాల జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కనికరం అశోక్ అన్నారు. బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం సిఐటియు కార్యాలయంలో మగ్గిడి జయయి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. గ్రామీణ ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిందన్నారు. కానీ ఈరోజు వరకు ఆ పథకాన్ని అమలు చేయలేదన్నారు. ప్రతి జాబు కార్డుకు 12000 సంవత్సరానికి ఒకసారి ఇస్తా అని ప్రకటించారు. కానీ ఇంతవరకు ఏ గ్రామంలో జాబ్ కార్డు కలిగిన ఉపాధి కూలీలకు ఇవ్వలేదన్నారు. వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మండలంలో భర్తలు చనిపోయినటువంటి వితంతువులు 100 మందికి పైగా ఉన్నారు. వీరందరికీ వితంతు పెన్షన్‌లు రాక పది సంవత్సరాల నుంచి వేచి చూస్తున్నారు బీడీ కార్మికులు జీవన భృతి కొరకు 2014 కటౌట్ డేటు ఉన్నటువంటి పిఎఫ్ ఉన్నటువంటి వాళ్లు ఉన్నారు.. వీరందరికీ పెన్షన్లు ఇవ్వాలని కోరుతున్నాం అన్నారు. మండలంలో ఇటీవల కురిసిన తుఫాను భారీ వర్షాలు కారణంగా రైతులు పత్తి పంట వరి పంట కూరగాయల పంటలు వీటన్నిటికీ ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి బాధిత రైతులను ఆదుకోవాలన్నారు. అదే విధంగా న్యాయమైన తమ డిమాండ్‌లను ప్రభుత్వం పరిష్కరించే దిశగా వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావటం కొరకు కార్యక్రమాన్ని రూపొందించుకొని ప్రభుత్వంపై పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోడిపెల్లి అంజన్న రాజన్న తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ లబ్ధిదారులకు సంచుల పంపిణీ

**మందమర్రి, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా అందించనున్న నాన్ ఓవెన్ సంచులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. మండలం లోని చిర్రకుంట గ్రామంలో బుధవారం రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన నాన్ ఓవెన్ సంచులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రామచందర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి అనేక అనేక పథకాలు ప్రవేశపెట్టి చిత్తశుద్ధితో అమలు చేస్తుంద న్నారు. నిరుపేదల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కామెర బాలయ్య, పెద్దాల రాజయ్య, సంపత్ రావు, కొప్పుల రాములు, దుర్గం సుధాకర్, రామటెంకి తిరుపతి, ఉప్పులపు భూమయ్య, సిద్దం భూమేష్, దుర్గం తిరుపతి పాల్గొన్నారు.

## భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

**మందమర్రి, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
సనాతన ధర్మాన్ని పాటిస్తూ, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికత వైపు నడుస్తూ, భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఎస్ఐ రాజశేఖర్, పంచముఖి హనుమాన్ ఆలయ పూజారి కృష్ణ చైతన్య ఆచార్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సూరిబాబులు తెలిపారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని పంచముఖి హనుమాన్ ఆలయం నుండి బెల్లంపల్లి మండలంలోని బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వరకు చేపట్టిన మహా పాదయాత్ర ప్రారంభోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై, పాదయాత్రను ప్రారంభించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భారతీయ సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ, సనాతన ధర్మాన్ని ఆచరించాలని కోరారు. అత్యంత పవిత్రమైన కార్తీక పౌర్ణమి రోజున పాదయాత్రగా ఆ మహాశివుని కొలిచేందుకు తరలి వెళ్లడం శుభప్రదమని అన్నారు. భక్తులకు భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేసి, పాదయాత్ర భక్తులకు పండ్లను పంపిణీ చేశారు.



# ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన బైక్ : అక్కడికక్కడే ఒకరు మృతి

### మరొకరి పరిస్థితి విషమం

**ఇంద్రవెల్లి, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
ఇంద్రవెల్లి మండలంలోని ముత్నూర్ గ్రామ సమీపంలోని మెండపల్లి ఎక్స్ రోడ్డు వద్ద బుధవారం యాక్సిడెంట్ జరిగింది. ఉట్నూర్ నుండి ఆదిలాబాద్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఆదిలాబాద్ వైపు నుండి వస్తున్న బైక్ ఢీకొట్టింది. దీంతో మండలంలోని హర్కపూర్ ఆంధ్ గూడా గ్రామానికి చెందిన బి.సంతోష్(23)అక్కడికక్కడే మృతి చెందాడు. మరో యువకుడు డీ.సంజీవ్(21)కు తీవ్రగాయాలు కాగా... స్థానికులు ఆయనను అంబులెన్స్ ద్వారా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రికి తరలించగా...ఆయన పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ ప్రమాదం జరగడానికి రోడ్డుపై ఏర్పడిన గుంతలే కారణమని గ్రామస్తులు వాపోతున్నారు. యాక్సిడెంట్‌లో మృతి చెందిన సంతోష్ కుటుంబానికి 20లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని హర్కపూర్ ఆంధ్‌గూడా గ్రామస్తులు డిమాండ్ చేశారు. గాయపడిన సంజీవ్‌కు ప్రభుత్వమే అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. ప్రతి ఏడాది ముత్నూర్ గ్రామ సమీపంలోని మెండపల్లి ఎక్స్ రోడ్డు వద్ద రోడ్డు ప్రమాదాలు జరుగుతు న్నాయని, ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించి రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.







# కడుపునొప్పితో విద్యార్థి మృతి

### గ్రామంలో విషాదఛాయలు

**నెన్నెల, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా నెన్నెల్ మండలంలోని ఆవుడం గ్రామంలో 9వ తరగతి చదువుతున్న వర్షిత్ సాయి అనే విద్యార్థి బుధవారం కడుపు నొప్పితో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. మంగళవారం పాఠశాలకు వెళ్లి వచ్చిన వర్షిత్ సాయి గ్రామంలో ఉన్న అమ్మమ్మ తాతయ్య వాళ్ళ ఇంటికి వెళ్లి వారితో బగారా రైస్, చికెన్ భోజనం చేశ దని, అదే రోజు రాత్రి ఇంటికి వెళ్లి పప్పుతో భోజనం చేసినట్లు తెలిపారు. బుధవారం ఉదయం కడుపునొప్పి వస్తుందని చెప్పడంతో కుటుంబ సభ్యులు స్థానిక ఆర్ఎంపి వైద్యుని వద్దకు తీసుకువెళ్లారని, కడుపునొప్పి ఎక్కువ కావడంతో స్థానిక వైద్యుని సూచనలు మేరకు మంచిర్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. పరిస్థితి విషమించడంతో కరీంనగర్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు వర్షిత్ సాయి తండ్రి కుమారస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు.





## బోథ్ మార్కెట్ యార్డ్‌ను తనిఖీ చేసిన మార్క్‌ఫెడ్ డీఎం

**బోథ్, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
బోథ్ మార్కెట్ యార్డ్‌ను బుధవారం మార్క్ ఫెడ్ డి.ఎం ప్రవీణ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మొక్కజొన్న, సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఆయా పంటల తేమ శాతాన్ని పర్యవేక్షించారు. నిబంధనల ప్రకారం రైతులు పంటలను మార్కెట్ యార్డ్‌కు తీసుకు రావాలని సూచించారు. పంటలను శుభ్రపరచి ఆరబెట్టి తీసుకురావాలని పేర్కొన్నారు. ఆయన వెంట పిఎసిఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, సీఈఓలు గోలి స్వామి, బారే భూషణ్, పలువురు రైతులు ఉన్నారు.

## నిర్మల్‌లో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నిర్మల్, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో డిఈ నాగరాజు తెలిపారు. విద్యుత్ మరమ్మతుల దృశ్య ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని, వినియోగదారులు సహకరించాలన్నారు.


# కన్నుల పండువగా వెంకన్న జాతర మహోత్సవం

## గోవింద నామస్మరణతో బారులు తీరిన భక్తజనం

**ఖానాపూర్, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ పట్టణంలోని పద్మావతి నగర్ కాలనీలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ 41 వార్షికోత్సవ బ్రహ్మోత్సవం భాగంగా బుధవారం వెంకన్న ఆలయంలో వైభవముగా శ్రీనివాసుడి జాతర మ హోత్సవం కొనసాగింది. బుధవారం ఆలయ ప్రాంగ ణంలో మహిళలు భక్తిశ్రద్ధలతో ఉదయం నుండి దీపారా ధన కార్యక్రమం నిర్వహించారు. యాజ్ఞాచార్యులు శ్రీ చక్ర పాణి వాసుదేవచార్యులు, ఆలయ అర్చకులు చక్రపాణి నరసింహామూర్తి, అర్చకులు నిమ్మగడ్డ సందీప్ శర్మ ఆధ్వ ర్యంలో జాతర మహోత్సవం భాగంగా హవానా, బలిహర ణదులు, రథయాగం, రథ బలి కార్యక్రమంలో నిర్వహిం చారు. ఇట్టి జాతరకు నిర్మల్ జిల్లా, మంచిర్యాల్ జిల్లా, జగిత్యాల జిల్లాల నలుమూల నుండి భక్తులు బారులు తీరారు. జాతరకు వచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో ముక్కులు చెల్లించుకున్నారు. భక్తులతో ఆలయ ఆవరణలో భక్తిశ్రద్ధ లతో గోవింద నామస్మరణతో కొనసాగింది. జాతరకు నలుమూలల నుండి విచ్చేసిన భక్తులకు ఎలాం టి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆలయ కమిటీ అ ధ్యక్షుడు అడ్డగట్ల రాజన్న, నిమ్మల రమేష్, అంజయ్య, గంగ నర్సయ్య, రాములు, లక్ష్మణ్ తెలిపారు.

# పశువుల పాకలో రక్త పింజర కలకలం

**బోథ్, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
నియోజకవర్గ కేంద్రానికి సమీపంలో ఉన్న పలువురి రైతుల పశువుల పాకలో విషసర్పాలు బయట పడుతుండడం తో రైతులు భయాందోళన కు గురవుతున్నారు. బుధవారం ఓ రైతు వ్యవసాయ భూమిలోని పశువుల పాకలో దాదాపు ఆరు అడుగుల పొడవైన రక్త పింజర పాము కనపడడంతో భయాందోళనకు గురై వెంటనే చుట్టుపక్కల ఉన్న రైతులకు తెలుపడంతో వారు వచ్చి పామును వెతికారు. రక్త పింజర అక్కడ ఉన్నవారి మీదకు బుసలు కొడుతూ వస్తుండడంతో ప్రాణ భయంతో దానిని చంపివేశారు. కొన్ని రోజుల క్రితం కూడా అక్కడి వ్యవసాయ పొలంలోని ఓ రైతుకు చెందిన పశువుల పాకలో దాదాపు ఆరు అడుగుల నాగు పాము కనిపించ దంతో ఇచ్చోడ మండలం నుండి పాములు పట్టే వారిని పిలిపించి దాదాపు రెండు గంటలు కష్టపడి పామును పట్టుకుని



అడవిలో వదిలేసినట్లు రైతులు తెలిపారు. ఏది ఏమైనా పశువుల పాకలలో భయానక విష సర్పాలు బయటపడుతుండ దంతో పశువుల పాకలోకి వెళ్లాలంటేనే రైతులు జంకుతున్నారు. పలువురు మాట్లాడుతూ రైతులు పశువుల పాకలో ఉన్న గడ్డి కానీ ఇతర పనిముట్లు తీసేటప్పుడు అలికిడి చేస్తూ తీయాలని పలువురు హెచ్చరిస్తున్నారు.

## 9న జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు

**కాసిపేట, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
కాసిపేట మండలం సోమగుడెం సింగరేణి మైదానంలో ఈ నెల 9న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి సీనియర్ పురుషుల, మహిళల వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు సూచించిన ధ్రువపత్రాలతో 9న ఉదయం 9గంటలకు హాజరుకావాలని జిల్లా వాలీబాల్ సంఘం అధ్యక్షుడు నల్ల శంకర్ సూచించారు.

## చెకుముకి పరీక్ష పోస్టర్ల విడుదల

**నిర్మల్, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించే జిల్లాస్థాయి జన విజ్ఞాన వేదిక చెకుముకి టాలెంట్ పరీక్ష పోస్టర్లను ఆ సంఘం నాయకులు బుధవారం విడుదల చేశారు. టీఎన్జీవో కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ఆకుల సుదర్శన్ నాయకులు గంగాధర్, షేక్ రఫీ, విశ్వేశ్వరరావు నారాయణ, రాములు తదితరులు పాల్గొన్నారు.





## సోమేశ్వర ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు

**బెల్లంపల్లి, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
మండలంలోని చంద్రవెల్లి గ్రామంలో శ్రీ అన్నపూర్ణ సమేత సోమేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఉదయం నగర సంకీర్తన, గోపూజ, ఆలయ మండపంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీ సోమేశ్వర వైన్స్ గ్రూప్స్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఆకాశదీప ప్రచురణ కార్యక్రమం నిర్వహించి, భజన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోమేశ్వర దేవాలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు కొమ్మెర మహాదేవ శర్మ, గ్రామంలోని సోమేశ్వర సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

## శివాలయంలో కార్తీక పౌర్ణమి పూజలు



**బెజ్జూర్, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండల కేంద్రంలోని శివాలయం, శ్రీ రంగనాయక స్వామి, హనుమాన్, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాలలో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని శివాలయంలో ప్రధాన అర్చకులు గురుదత్ ఆధ్వర్యంలో అభిషేకం, అర్చనలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో భక్తులు 365 వత్తులను వెలిగించి ముగ్గులు చెల్లించుకున్నారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో భక్తులతో ఆలయాలు కిటకిటలడాయి.

## తాండూరులో వైభవంగా కార్తిక పౌర్ణమి వేడుకలు

**తాండూర్, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలో భక్తులు, మహిళలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. వేకువ జామునే మహిళలు ఉసిరి, తులసి చెట్ల వద్ద దీపాలు వెలిగించడమే కాకుండా తులసి వ్రతాలను నోముకున్నారు. మండలంలోని పలు దేవాలయాలలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. బుగ్గ రాజరాజేశ్వర ఆలయం, నంబాల శివాలయం, గంగాపూర్ బాలాజీ ఆలయాలతో పాటు మంచిర్యాల గోదావరి నదికి తరలివెళ్లి పుణ్య స్నానాలు ఆచరించి పూజలు నిర్వహించారు.



# ప్రజలలో పోలీసు వ్యవస్థపై గౌరవం పెంచేలా విధులు నిర్వర్తించాలి






### వీపీవో విధానం కచ్చితంగా అమలు చేయాలి అసాంఘిక కార్యకలాపాలను రూపుమాపాలి
### బేల పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**బేల, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
బేల పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలలో పోలీసు వ్యవస్థపై ఉన్న గౌరవం పెంచేలా విధుల నిర్వహణ చేపట్టాలన్నారు. సరిహద్దులో అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వర్తించాలన్నారు. ముందుగా పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి పరిశుభ్రతతో పోలీస్ స్టేషన్ నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా సిబ్బందితో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ బాధితుల సమస్యలపై సిబ్బందిని కేటాయించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. బాధితుల సమస్యలను పరిష్కరించినప్పుడు పోలీసు పట్ల గౌరవం, నమ్మకం, మరియు పోలీసు వ్యవస్థపై ఉన్న పేరు పెరుగుతాయని సూచించారు. ప్రజలను విజిబుల్ పోలీసింగ్ కనబడే విధంగా ప్రతిరోజు ప్రజలతో మమేకమై విధులను నిర్వర్తిస్తూ ఉండాలి. జాతీయ రహదారి ఉన్నందున ప్రతి రోజు వాహన తనిఖీలు నిర్వహిస్తూ ప్రమాదాలను నివారించాలని సూచించారు. అదేవిధంగా సాయంత్రం సమయాలలో ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ద్విచక్ర వాహన ప్రమాదాలను అరికట్టాలని సూచించారు. గ్రామాల వారీగా సిబ్బందిని కేటాయించి విలేజ్ పోలీస్ ఆఫీసర్ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. విపిఓ ద్వారా సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని గ్రామాలలో జరుగుతున్న ప్రతి ఒక్క ఆసాంఘిక కార్యకలాపాలు, పూర్తి సమాచారం రాబట్టాలని తెలిపారు. ముఖ్యంగా గంజాయి సమాచారం, గంజాయి రవాణా, గంజాయి పండించడం ఇలాంటి వాటి సమాచారం రాబట్టేందుకు పటిష్టమైన సమాచార వ్యవస్థను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో గ్యాంబ్లింగ్, గేమింగ్ లాంటివి జరగకుండా చూడాలన్నారు. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులలో పాల్గొని సిబ్బంది నిశ్నాతులుగా కావాలని ఎలాంటి తప్పులు చేయకుండా రికార్డుల నిర్వహణ చేపట్టాలని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారి విధులను పర్యవేక్షిస్తూ కోర్టు కేసుల ప్రస్తుత స్థితిగతులు నేరస్థులకు వారెంట్లు సమన్లు సరైన సమయంలో అందేలా పర్యవేక్షించాలని సూచించారు. ఉత్తమమైన ప్రతిభ కనబరిచిన సిబ్బందికి నగదు రివార్డు ప్రశంసా పత్రాలను బహుకరించి అభినందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, బేల ఎస్సై ఎల్ ప్రవీణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'అమ్మకు అక్షరమాల'ను విజయవంతం చేయండి



**జైపూర్, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
అమ్మకు అక్షరమాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి అజ్మీర పురుషోత్తం పేర్కొన్నారు. బుధవారం ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఓబీ, వీవోఏలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నిరక్షరాస్యులను గుర్తించి వారికి చదువు నేర్పించడానికి వలంటరీ టీచర్లను గుర్తించి ఉల్లాస్ యాప్‌లో నమోదు చేశామన్నారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేసే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి గ్రామ సంఘం నుంచి ఇద్దరు ఓబీలకు, వీవోఏలకు రాష్ట్రస్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఓబీలకు, వీవోఏలకు ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకుని ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు అనిత, మండల సమాఖ్య అధ్యక్షురాలు మాలతి పాల్గొన్నారు.

# పోలీసు స్టేషన్ నుంచి హత్య కేసు నిందితుడి పరారీ

**రెబ్బెన, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
కుమరం భీం జిల్లా తిర్యాణి మండలం పిట్టగూడలో వృద్ధుడిని మంత్రాలు చేస్తున్నాడనే నేపంతో నాలుగు రోజుల క్రితం హత్య చేసిన నిందితుడు సోమవారం రాత్రి రెబ్బెన సీఐ కార్యాలయం నుంచి పారిపోయాడు. తిర్యాణి మండలంలోని పిట్టగూడ గ్రామానికి చెందిన హనుమంత రావు(50)ను మంత్రాలు చేస్తున్నాడనే నేపంతో అదే గ్రామానికి చెందిన సిడాం వినోద్ శనివారం రాత్రి గొడ్డలితో దాడి చేసి హత్య చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసు లు వినోద్‌ను అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం రెబ్బెన సర్కిల్ కార్యాలయానికి తరలించారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి బహిర్భూమికి వెళుతానని చెప్పడంతో అక్కడ ఉన్న కానిస్టేబుళ్లు బాత్‌రూంకు తీసుకెళ్లారు అక్కడికి చేరుకున్నాక వినోద్ వెంట వచ్చిన పోలీసులను తోసి వేసి భవనం గోడ దూకి బేడీలతోనే పారిపోయాడు. పోలీసులు అతడి ఆచూకీ కోసం చుట్టు పక్కల గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రి వేళ కావడంతో హంతకుడు పోలీసులకు చిక్కలేదు. మంగళవారం తెల్లవారు జాము నుంచే రెబ్బెన, తిర్యాణి మండలాల్లో నిందితుడి కోసం ముమ్మరంగా గాలించారు. ఈ మేరకు రెబ్బెన పోలీసు స్టేషన్‌కు వెనక వైపు కొంత దూరంలో ఉన్న పత్తి చేనులో నిందితుడికి వేసిన బేడీలు లభించాయి. తిర్యాణి మండలంలోని రొంపల్లి సమీపంలో అక్కడి స్థానికులకు నిందితుడు వినోద్ కనిపించినట్లు స్థానికులు అందించిన సమాచారం మేరకు రొంపల్లి పరిసర ప్రాంతాల్లో పోలీసులు గాలింపు చేపట్టారు. బుధవారం సాయంత్రం వరకు కూడా నిందితుడి ఆచూకీ లభించక పోవడంతో పోలీ సుల్లో ఆందోళన నెలకొంది. రెబ్బెన సీఐ సంజయ్‌తో పాటు తిర్యాణి, రెబ్బెన ఎస్సైలు, సిబ్బంది నిందితుడి ఆచూకీ కోసం ఆరా తీస్తున్నారు.





## టెంబరేనిలో అరుదైన ఉర్దూ-ఫార్సీ శాసనాలు

**దిలావర్‌పూర్, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
దిలావర్‌పూర్ మండలం టెంబర్నీలోని చారిత్రక షా లుత్‌ఫుల్లా దర్గ వద్ద 17వ శతాబ్దపు ఉర్దూ,ఫార్సీ భాషల్లో రెండు దైవ శాసనాలు గుర్తించినట్లు చరిత్ర పరిశోధకుడు దేవరావ్ బుధవారం తెలిపారు. శాసనాలు అల్లాహ్ దయ, రక్షణకు సంబంధించిన ఖురాన్ వచనాలను చెక్కినవని తెలిపారు. ఈ దర్గా 1916-17లో పురావస్తు శాఖ రికార్డుల్లో నమోదైనట్లు వారు పేర్కొన్నారు.

## బీఆర్ఎస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దు

**ఆదిలాబాద్, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఇస్తున్న హామీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ ఇంఛార్జ్ ఆత్రం సుగుణ అన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో కొనసాగుతున్న ఉపఎన్నికల ప్రచారంలో ఇవాళ ఆమె హాజరై మాట్లాడారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన రెండేళ్లలోనే ప్రజల సమస్యలు పరిష్కారమయ్యాయని పేర్కొన్నారు.








# దీపారాధన..తులసి పూజలు

- శివ నామస్మరణతో మార్మోగిన ఆలయాలు
- ఉదయం నుంచే కొనసాగిన భక్తుల రద్దీ
- స్వామి వారికి పంచామృతాలతో రుద్రాభిషేకం
- ఉసిరి చెట్ల వద్ద దీపాలు వెలిగించిన మహిళలు
- భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు
- పలువురు ప్రముఖుల ప్రత్యేక పూజలు

**ఆసిఫాబాద్, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో శివకేశవులకు అత్యంత ప్రీతికరమైన కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం మహిళలు దీపారాధన, తులసి పూజలు నిర్వహించారు. తులసి మొక్కను పూజించడం వల్ల లక్ష్మీదేవి ఇంట్లో నివాసం ఉంటుందని, దీపారాధన చేయడం ద్వారా దుష్టశక్తులు దూరమవుతాయని భావిస్తారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో శివాలయాల్లో పౌర్ణమి వేడుకలు వైభవోపేతంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో ఊరంతా కార్తీక పౌర్ణమి సందడి కనిపించింది. తెల్లవారు జామునే జిల్లా కేంద్రంలోని శివాలయాల్లోకి వెళ్లి అభిషేకాలు, క్షీరాభిషేకాలు, రుద్రాభిషేకాలు చేశారు. భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ వ్రతాలు, తులసి పూజలు, నోములను భక్తులు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఆలయాలకు. తెల్లవారు జాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. భక్తులు పట్టణ సమీపంలని పెద్దవాగులో పుణ్యస్నానాలు ఆచరించి ఆలయంలో భక్తి శ్రద్ధలతో స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. ఆలయం వెలుపల కార్తీక దీపాలు వెలిగించారు. దీంతో ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక శోభ నెలకొంది. కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని పట్టణంలోని ఆర్యవైశ్యులు దేవుడి చిత్రపటాలతో వాసవి ఆలయం నుంచి పలు వీధుల గుండా నగర సంకీర్తన నిర్వహించారు. అలాగే పలు ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వాంకిడి మండల కేంద్రంలోని శివాలయం, హనుమాన్ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దీపారాధనలు నిర్వహించారు. మహిళలు తెల్లవారుజామునే పుణ్యస్నానాలు ఆచరించి దీపాలు వెలిగించి చికిలి నదిలో వది లారు. పెంచికలపేట మండలంలోని పలు శైవక్షేత్రాలు, రామాలయాలు, హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయంలో దీపాలు వెలిగించారు. అలాగే ఇళ్ల వద్ద తులసి, ఉసిరిక చెట్లకు పూజలు నిర్వహించి దీపాలు వెలిగించారు. రెబ్బెన మండలం ఇందిరానగర్ గ్రామంలో కనక దుర్గాదేవి స్వయంభు శ్రీ మహంకాళి దేవస్థానంలో అమ్మవారికి, కాల భైరవ స్వామికి, అరుణాచల శివుడికి, కనీశ్వరస్వామికి, గర్భగుడిలో ఉన్న మహంకాళి అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దీపారాధన చేసి ఉసిరి దీపాలతో హారతులిచ్చి నైవేద్యాలు సమర్పించారు. బెజ్జూరు మండలంలో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మండల కేంద్రంలోని రంగనాయక శివాలయం, హనుమాన్, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఆలయాల్లో ఉసిరక, తులసీ మొక్కలకు వత్తులు దీపాలు వెలిగించి పూజలు చేశారు. కెరమెరి మండల కేంద్రంలోని శివాలయంలో వేదపండితులు బాపుదేవ్ కులకర్ణి ప్రత్యేక పూజలు చేపట్టారు. గోయగాం గ్రామంలోని శివాలయంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకుడు శంకర్ మహారాజ్ ప్రత్యేక పూజలు చేశారు. మండల వ్యాప్తంగా గ్రామాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఇళ్లలో ప్రత్యేక తులసీ పూజలు చేపట్టి సమీప జలాశయాల్లో, వాగుల్లో దీపాలు వదిలారు. దహెగాం. మండలంలో ఉదయం నుంచే ఆలయాల్లో భక్తులతో సందరడి నెలకొన్నది. మండలంలోని శివకేశవాలయం, అయినం శివపంచాయతన క్షేత్రం, లగ్గాం ఉమాచంద్రశేఖర ఆలయంలో భక్తులు తులసి, ఉసిరిక చెట్లకుప్రత్యేక పూజలు నిర్వహించి దీపాలు వెలిగించారు. అనంతరం ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శివకేశవ ఆలయంలో సాయంత్రం దీపోత్సవం నిర్వహించారు. సిర్పూర్(యు) మండలంలోని ప్రజలు ఆలయలల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో గల గోండు రాజుల కాలం నాటీ అతి ప్రాచీనమైన మహదేవ్ ఆలయంలో భక్తులు బుధవారం ఉదయం నుంచే భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. పిల్లలు, మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు.



## వ్యవసాయ పనిముట్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**రెబ్బెన, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**

సబ్సిడీపై రెబ్బెన మండలానికి మంజూరైన వ్యవసాయ పనిముట్ల కోసం రైతుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి దిలీప్ బుధవారం తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన రైతులకు 50%, ఇతర వర్గాలకు 40% సబ్సిడీపై పరికరాలు అందజేస్తామన్నారు. అవసరం ఉన్న రైతులు ఈనెల 15లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

### ఒకరి మృతి ఇద్దరికి తీవ్ర గాయాలు..

**బేల, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**

ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బేల మండల కేంద్రంలో లోని గణేష్ గార్డెన్ ఎదుట జాతీయ రహదారిపై బుధవారం రాత్రి ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బేలకు చెందిన శ్రీకాంత్ అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు క్షతగాత్రులను ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు.



## కొనసాగుతున్న ప్రైవేటు కళాశాలల బంద్



**మంచిర్యాల, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**

నాలుగేండ్లుగా ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ నిధులు విడుదల చేయనందుకు నిరసనగా రాష్ట్రంలోని అన్ని ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య (ఫతి) ఆధ్వర్యంలో కళాశాలలు బంద్ చేసి చేపట్టిన నిరసన కార్యక్రమాలు బుధవారం సైతం కొనసాగా యి. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు మాట్లాడుతూ మా సమస్యలను ప్రజాప్రతినిధులు ప్రభు త్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చీఫ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, సివి రామన్ డిగ్రీ కళా శాల కరస్పాండెంట్ గడిపల్లి నర్సయ్య, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎస్ వి రమణ, మిమ్స్ కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాసరాజు, డైరెక్టర్ శ్రీధర్, వివేకవర్ధిని కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ , శ్రీ హర్ష డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మనోహర్‌రెడ్డి, వాగ్దేవి డిగ్రీ కళాశాల డైరెక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.


## మహిళ రక్షణకై షీ టీమ్స్ ఎల్లప్పుడూ సిద్ధం

**మౌనంగా ఉండొద్దుత ఫిర్యాదు చేయాలి - రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**




**మంచిర్యాల, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**

మహిళలు, యువతుల రక్షణ కోసమే షీటీం ఉందని, వేధింపులపై మౌనంగా ఉండవద్దని, ఫిర్యాదు చేస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకనలో తెలిపారు. మహిళల రక్షణ కోసమే షీటీం పని చేస్తుందని, కమిషనరేట్ పరిధిలో రెండు షీటీం బృంధాలు పని చేస్తున్నాయన్నారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో కేసు, గుడ్‌టచ్, బ్యాడ్ టచ్, ఆత్మహత్యలు, డ్రగ్స్, బాల్య వివాహాలు, మహిళా చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. సమస్య వచ్చినప్పుడు 100కు డయల్ చేస్తే తక్షణమే స్పందిస్తామన్నారు. టీ సేఫ్ యాప్, మహిళల భద్రత, రక్షణ చర్యలు, తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాల ద్వారా చైతన్యపరుస్తున్నామని వివరించారు. సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని, లేదా ఆన్‌లైన్ క్యూఆర్ కోడ్, వాట్సాప్ ద్వారా కూడా స్వీకరిస్తామన్నారు. మహిళలు, బాలికలపై అసభ్యకర పోస్టులు పెట్టే వారు, సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్ షీటీం సమన్వయంతో పని చేస్తున్నాయని, దీని కోసం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళలు, బాలికలు, విద్యార్థులు షీటీం సేవలను వినియోగించుకోవాలని కోరారు. మంచిర్యాల జోన్ పరిధిలోని వారు 8712659386 నంబర్‌కు ఫోన్‌ద్వారా కానీ, వాట్సాప్ ద్వారా కానీ సందేశం పంపిస్తే తక్షణమే పోలీసుల సహాయం అందుతుందని చెప్పారు. షీటీంలకు 69 ఫిర్యాదులు అందగా 12 ఫిర్యాదులు నేరుగా అందాయన్నారు. 57 కేసుల్లో రెడ్ హ్యాండె డ్‌గా పట్టుకున్నామన్నారు. రెడ్ హ్యాండెడ్ కేసుల్లో ఆరు పిట్టి, ఎనిమిది కౌన్సెలింగ్‌లు, 43 హెచ్చరించి కౌన్సెలింగ్ నిర్వహించామని వివరించారు. అక్టోబరులో మంచిర్యాల జిల్లాలో 25 అవగాహన సదస్సులను ఏర్పాటు చేశామన్నారు. అక్టోబరులో మంచిర్యాల పరిధిలో 126 హాట్‌స్పాట్ ప్రాంతాలను గుర్తించామని తెలిపారు. పోలీసులు ప్రజల కోసమే పని చేస్తారని, మహిళలు, విద్యార్థులు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సూచించారు.



## ఎల్లంపల్లికి వరద ప్రవాహం

**మంచిర్యాల, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**

ఎగువ నుంచి ఎల్లంపల్లి ప్రాజెక్టు వరద ప్రవాహం కొనసాగుతోంది. బుధవారం ఉదయం 8:15 గంటలకు 1,18,501 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు కాగా, ప్రాజెక్టు నుంచి 1,26,223 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్ట నీటి నిల్వ 19.9 టీఎంసీలు, జలమట్టం 147.9 మీటర్లుగా ఉన్నట్లు పేర్కొన్నారు.

## ఎదురెదురుగా ఢీకొన్న ఆర్టీసీ బస్సు, కారు

**ముథోల్, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**

ముథోల్ సమీపంలోని విఠోలి-ముథోల్ రహదారిపై బుధవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సు, కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఎయిర్‌బ్యాగులు తెరుచుకోవడంతో కారు ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. బస్సు ప్రయాణికులకు ఎటువంటి గాయాలు జరగలేదు. ఘటన స్థలాన్ని ముథోల్ ఎస్సై పెర్సిస్, డీఎం హరిప్రసాద్ పరిశీలించారు.

## టోంకిని ఆలయానికి పోటెత్తిన భక్తులు

**సిర్పూర్ (టి), నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**

సిర్పూర్ (టీ) మండలంలోని టోంకిని ఆలయానికి బుధవారం భక్తులు భారీగా తరలివచ్చారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. కార్తీక పౌర్ణమి రోజున ప్రత్యేక పూజలు నిర్వహించడంతో మంచి జరుగుతుందన్నారు.






# కార్తీక దీపాల కాంతుల్లో బాసర క్షేత్రం

- ఆలయాలకు కార్తీక శోభ
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కిక్కిరిసిన ఆలయాలు
- వైభవంగా తులసి కల్యాణాలు..
- భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతాలు
- పూజలు చేసిన ఎమ్మెల్యే పాయల్ దంపతులు
- బాసరలో వైభవం కార్తీక పౌర్ణమి ఉత్సవాలు
- ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న గోదావరి

**ముథోల్, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
కార్తీక పౌర్ణమి సందర్భంగా బాసర గోదావరి తీర ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో కాంతిమంతంగా మారింది. వేలాదిమంది భక్తులు తెల్లవారుజాము నుంచే గోదావరిలో స్నానం చేసి, బాసర సరస్వతీ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రం నలుమూలల నుంచి మాత్రమే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి నిర్వహించిన గంగా హారతి, జ్వాలాతోరణం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఆలయ అర్చకులు, వైదిక బృందం వేదమంత్రాలతో గోదావరి తీరాన్ని మార్మోగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ దంపతులు ఉత్సవాలలో పాల్గొని గంగా హారతికి హాజరయ్యారు. వేద పండితులు వారికి ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. గోదావరి తీరమంతా దీపాల కాంతులతో నిండిపోగా, భక్తుల భజనలు, హారతుల నినాదాలతో బాసర పుణ్యక్షేత్రం ఆధ్యాత్మిక కాంతులతో మునిగిపోయింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, ఏఎస్పీలు అవినాష్ కుమార్, రాజేష్ మీనా తదితర అధికారులు పాల్గొన్నారు.

కార్తీక మాసంలో అంటేనే చాలు ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటుందని, నెల రోజుల పాటు ఆలయాల్లో కార్తీక దీపోత్సవ శోభ కనబడుతోంది. ముఖ్యంగా కార్తీక పౌర్ణ మి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవా రం జిల్లా వ్యాప్తంగా పలు ఆలయాల్లో కార్తీక దీపోత్సవం, కాగడ హారతి వేడుకలను భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని అతి ప్రాచీన ఆలయాల్లో ఒకటైన శ్రీ రామచంద్ర గోపాలకృష్ణ మఠం లో, జైనథ్ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో బుధవారం తెల్లవారు జామున నిర్వ హించిన కాగడ హారతి వేడుకల్లో వేలాదిగా భక్తులు పాల్గొన్నారు. శ్రీ రామచంద్ర గోపాల కృష్ణ మఠం లో జరిగిన కాగడ హారతిలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మఠాధిపతి శ్రీ యోగానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో స్వామి వారికి ఎమ్మెల్యే దంపతులచే ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం వేలాదిగా తరలివచ్చిన భక్తులతో కలిసి కాగడ హారతిని వెలిగించిన ఎమ్మెల్యే దంపతులు దీపోత్సవం లో భక్తి ప్రపత్తులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడు తూ కార్తీక మాసం అంటేనే దీపోత్సవాలు, కాగడ హారతిలకు ప్రత్యేకగా నిలుస్తుందన్నారు. ఆధ్యాత్మికత వల్లనే మనిషికి ప్రశాంతత నెలకొంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావనతో మెలగాలని సూచించారు. కార్తీ క మాసంలో కోటి దీపోత్సవాలు, కాగడ హారతులతో ఆలయాలలో ఆధ్యాత్మిక శోభ సంత రించుకుంటున్నాయని తెలిపారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా శివాలయాలతో పాటు అన్ని ఆలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. ఉద యం నుండే ఆలయాల వద్ద భక్తులు వత్తుల తో దీపాలు వెలగించి నివేదించారు.ఇంటి ప్రాంగణాలలో తులసి మొక్కకు ప్రత్యేక పూజ లు నిర్వహించి నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు.పలువురు అత్యంత వైభవంగా తులసి కళ్యాణం చేపట్టారు.







## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చైర్మన్

**నిర్మల్, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ నియోజకవర్గంలోని మామడ మండలం పొన్కల్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమారెడ్డి ప్రారంభించారు. వరి పండించిన రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రైతులు పాల్గొన్నారు.

## అడెల్లి ఆలయంలో అన్నదానం

**సారంగాపూర్, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
సారంగాపూర్ మండలం అడెల్లి పోచమ్మ ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా బుధవారం ఉత్సవాలకు హాజరైన భక్తులకు ప్రముఖ వ్యాపారవేత్త మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సోదరుడు సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.



# సింగరేణి కళాకారులు కోలిండియా పోటీల్లో రాణించాలి

**ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ - ముగిసిన సింగరేణి స్థాయి సాంస్కృతిక పోటీలు**

**మందమర్రి, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని సీఈఆర్ క్లబ్ లో వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్(డబ్ల్యుపిఎస్ అండ్ జిఎ) ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన సింగరేణి స్థాయి సాంస్కృతిక పోటీలు బుధవారం ముగిశాయి. సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాలోని కళాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కళా ప్రదర్శనలు ఆద్యాంతం వీక్షకులను విశేషంగా అలరించాయి. పోటీల అనంతరం నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ ఏరియా ఉన్నతాధికారులు, యూనియన్ ప్రతినిధులతో కలిసి హాజరై, విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ, సింగరేణి కళాకారులు, క్రీడాకారులు కోలిండియా స్థాయిలో జరిగే క్రీడా పోటీల్లో, సాంస్కృత కార్యక్రమాల్లో రాణించి, సింగరేణి ఖ్యాతిని చాటాలని తెలిపారు. సింగరేణి యాజమాన్యం కార్మికుల ఉద్యోగుల సంక్షేమ కొరకు నిరంతరం కృషి చేస్తూ, ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందని వివరించారు. ఉద్యోగుల ఆరోగ్య విషయంలో, శారీరక, మానసిక ఉల్లాసం కొరకు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. కంపెనీ లెవెల్ సాంస్కృతిక పోటీలు నిర్వహించడం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. గెలుపొందిన కళాకారులు కోలిండియా స్థాయి పోటీల్లో తమ ప్రతిభ ప్రావీణ్యాలను కనబరిచి, బహుమతులు సాధించి, సింగరేణికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని కోరారు. ఫోక్ డాన్స్‌లో మందమర్రి, బెల్లంపల్లి ఏరియా ఎన్ శ్రీనివాస్ బృందం మొదటి బహుమతి గెలుపొందడం సంతోషకరమని ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈకార్యక్రమంలో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా క్రీడల గౌరవ కార్యదర్శి, సీనియర్ పిఓ ఎం కార్తీక్, ఏరియాల క్రీడా సూపర్వైజర్లు డి జాన్ వెస్లీ, సిహెచ్ అశోక్, ఎం నరేందర్ రెడ్డి, పరస శ్రీనివాస్, హెచ్ రమేష్, ఏరియా క్రీడల సంయుక్త కార్యదర్శి శివకృష్ణ, అన్ని ఏరియాల కల్చరల్ కోఆర్డినేటర్లు, కళాకారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



# కానిస్టేబుల్‌పై దాడి చేసిన ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

**బెల్లంపల్లి, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
విధుల్లో పోలీసు కానిస్టేబుల్‌పై దాడి చేసి, పోలీసు విధులను ఆటంకం కలిగించిన ఇద్దరిని బుధవారం అరెస్ట్ చేసినట్లు బెల్లంపల్లి మండలం తాళ్ళగురిజాల ఎస్సై రామకృష్ణ తెలిపారు. సెప్టెంబర్ 6న గణేష్ నిమజ్జనం ఉత్సవాల సందర్భంగా చింతకుంట్ల గణేష్, మహేష్‌లు కానిస్టేబుల్‌పై దాడి చేశారన్నారు. వారి ఇంటి దగ్గర పట్టుకొని రిమాండ్‌కు తరలించామని పేర్కొన్నారు.








# ఆదిలాబాద్‌లో ఉద్రిక్తత

- ఆదిలాబాద్ ఎంపీ నగేష్ ఇంటి ముట్టడి
- మాజీ మంత్రి జోగు రామన్న అరెస్ట్
- రైతుల సమస్యలపై బీఆర్ఎస్ నిరసన
- పోలీసులు కార్యకర్తలకు మధ్య తోపులాట

**ఆదిలాబాద్, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్‌లో బీఆర్ఎస్ చేపట్టిన నిరసన ఉద్రిక్తతకు దారి తీసింది. ఆదిలాబాద్ జిల్లాలో పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ ఇంటిని ముట్టడించారు. రైతుల పట్ల కేంద్రం అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు చేపట్టిన నిరసనలో భాగంగా.. ఎంపీ ఇంటి ముందు మాజీమంత్రి జోగు రామన్నతో పాటు నేతలు బైటాయించి పెద్ద ఎత్తున నిరసన నినాదాలు చేశారు. ఎంపీ ఇంటి ముట్టడి విషయం తెలుసుకున్న పోలీసులు మూడు వైపులా బారికేడ్లు ఏర్పాటు చేసి రక్షణ కల్పించారు. బారికేడ్లను తోసుకుంటూ మాజీమంత్రితో పాటు నేతలు ఎంపీ ఇంటి వైపు వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. రైతుల పట్ల కేంద్రం తీరు ఏమాత్రం సరికాదంటూ నిరసన నినాదాలతో హోరెత్తించారు. వెంటనే అక్కడికి చేరుకున్న డీఎస్పీ జీవన్ రెడ్డి.. జోగురామన్నతో పాటు ప్రధాన నేతలను బలవంతంగా వాహనాల వరకు తీసుకెళ్ళారు. ఈ క్రమంలో పోలీసులు, నేతలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఇరువురి మధ్య తోపులాట జరగడంతో పలువురు కార్యకర్తలకు గాయాలయ్యాయి. చివరికి మాజీ మంత్రిని పోలీసు వాహనంలో తరలించే ప్రయత్నం చేయగా.. వాహనాన్ని నేతలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. వారిని దాటుకుని పోలీసులు రూరల్ స్టేషన్ కు ఆయనను తరలించగా.. సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్‌తో పాటు పలువురు నేతలు తిరిగి ఎంపీ ఇంటి ముందు ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. ఇందులో నాయకులు విజ్జగిరి నారాయణ, గంద్రత్ రమేష్,అలాల్ అజయ్,సెవ్వ జగదీష్ పాల్గొన్నారు. తేమ నిబంధనలు లేకుండా పత్తిని కొనుగోలు చేయాలనీ ఎన్నోమార్లు వినతులు ఇచ్చినా పట్టించుకునే నాథుడు లేదాని,తాజాగా ఎకరానికి ఏడూ క్వింటాళ్ళు మాత్రమే సీసీఐ కొనుగోలు చేస్తుందన్న నిబంధనను తెచ్చి రైతులను కేంద్రం నట్టేట ముంచుతోందని మాజీమంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న మండిపడ్డారు. అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనుగోళ్లకు కేంద్రం కొత్త నిబంధనలను తెస్తూ వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు.పత్తి కొనుగోళ్ళు ప్రారంభమైన తొలిరోజు ఆరువందల పత్తి వాహనాలు వస్తే అందులో అయిదింటికి మాత్రమే పన్నెండు శాతం తేమ వచ్చిందని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న సీసీఐ నిబంధనలు సడలించాల్సింది పోయి.. స్థానిక ఎంపీ,ఎమ్మెల్యేలు వాటిని సమర్ధించడం అన్యాయమని మండిపడ్డారు. రైతులకు మద్దతు ఇవ్వకుండా, కేంద్రంపై ఒత్తిడి తీసుకురాకుండా వ్యవహరించడం ఎంత మేరకు సమంజసమని ప్రశ్నించారు. రైతుల నడ్డి విరిచేలా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టేందుకే ఎంపీ ఇంటి ముట్టడి చేశామని, పోలీసులను మోహరించి తమను అక్రమంగా అరెస్టు చేశారన్నారు. సోయా కొనుగోళ్ళ కేంద్రాలను ప్రారంభించినప్పటికీ కొనుగోళ్ళు మాత్రం జరగడం లేదన్నారు. అన్నదాతకు అండగా బీఆర్ఎస్ పార్టీ పోరాటం తప్పదని స్పష్టం చేశారు.



## జిన్నింగ్ మిల్లుల నిరవధిక సమ్మె వాయిదా

### యథావిధిగా కొనుగోళ్లు

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర మంత్రి వర్యులు, ఏపీసీ, సెక్రటరీ, సీసీఐ సిఎండీ, జిన్నింగ్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మధ్య జరిగిన చర్చల నేపథ్యంలో నవంబర్ 6వ తేదీ నుండి ప్రారంభమయ్యే నిరవధిక సమ్మెను వాయిదా వేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజార్షి షా తెలిపారు. రేపటి నుండి మార్కెట్ యార్డులు, జిన్నింగ్ మిల్లులలో మొక్కజొన్న (ప్రోక్యూర్‌మెంట్) కొనుగోలు కార్యక్రమాలు యథావిధిగా కొనసాగుతాయని ఆయన తెలిపారు. జిల్లా మార్కెటింగ్ అధికారులు ఈ సమాచారాన్ని రైతులకు విస్తృతంగా చేరేలా ప్రచారం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## అడెల్లి ఆలయంలో విఠల్ రెడ్డి పూజలు

**సారంగాపూర్, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
సారంగాపూర్ మండలం అడెల్లి పోచమ్మ ఆలయంలో ముధోల్ మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమంలో భాగంగా పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అధికారులు ఉన్నారు.



## పేద కుటుంబానికి వైద్యుల చేయూత



**నిర్మల్, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణంలోని తిరుమల నర్సింగ్ హోంలో పేద కుటుంబానికి వైద్యులు చేయూత అందించారు. అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలానికి చెందిన స్వప్న గర్భిణిగా ఉంటూ ఏడు నెలలకి పాప జన్మించడంతో ఆ పాపకు బరువు పెరగడానికి మెరుగైన వైద్యం పిల్లల వైద్యులు డాక్టర్ మురళీధర్ ఆధ్వర్యంలో అరుదైన చికిత్సను అందించి కోల్కున్న తర్వాత బుధవారం డిశ్చార్జ్ చేసినట్టు తెలిపారు. పేద కుటుంబం కావడంతో వారికి మెరుగైన వైద్యం అందించారు.

## నాటు సారా విక్రయిస్తున్న వారిని పోలీసులకు అప్పగించిన గ్రామస్థులు



**దహెగాం, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
దహెగాం మండలం కర్జీ గ్రామ ప్రజలు నాటు సారా అమ్మే వాళ్లను పట్టుకుని బుధవారం పోలీసులకు అప్పగించారు. గత కొన్ని రోజుల క్రితం నాటు సారా అమ్మవద్దని, త్రాగవద్దని గ్రామ యువత ప్రతిజ్ఞ చేశారు. ఈ మేరకు నాటు సారా విక్రయం, రవాణా చేయొద్దని ఎన్నో సార్లు హెచ్చరికలు చేసినా వినక పోవడంతో నాటు రవాణా చేసిన వారిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు


### మురళీకృష్ణ ఆలయంలో కార్తీకమాసం పూజలు

**నిర్మల్, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల్లో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని అయ్యప్ప క్షేత్రం మురళి కృష్ణ ఆలయం దిలావర్‌పూర్ మండలం కదిలి పాపేశ్వరాలయం శివకోటి ఆలయం ఇతర ఆలయాల్లో మహిళలు కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు.

## రెండవ శనివారం సెలవు రద్దు

**ఆదిలాబాద్, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
ఈ నెల8న రెండవ శనివారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలకు పని దినాలుగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఉత్తర్వులు జారీచేశారు. ఆగస్టు 28న అత్యదిక వర్షం కురిసిన నేపథ్యంలో సెలవులు ఇవ్వడంతో ఆ సెలవు దినానికి బదులుగా ఈ రెండవ శనివారం విద్యా సంస్థలు సెలవు రద్దు చేశామని పేర్కొన్నారు. విద్యా సంస్థలు గమనించాలని ఆయన సూచించారు.

## తెగిపడ్డ విద్యుత్ వైర్.. తప్పిన ప్రమాదం



**జన్నారం, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని ఇందన్పల్లి ప్రధాన రహదారిపై స్థానికులు అప్రమత్తం కావడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రధాన రహదారి పక్కన బుధవారం ఉదయం విద్యుత్ వైరు తెగిపడిపోయింది. దీంతో రోడ్డుపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. అప్రమత్తమైన స్థానికులు అధికారులకు సమాచారం అందించి విద్యుత్ సరఫరాను నిలిపివేయించారు. రెండు నెలలుగా చెబుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.



## గోలేటి ఏరియా వర్క్ షాప్‌కు పూర్వవైభవం తేవాలి

**బెల్లంపల్లి, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి ఏరియాలో దాదాపు వంద సంవత్సరాలకు సరిపడా అపారబొగ్గు నిక్షేపాలు ఉన్నాయని హెచ్ఎంఎస్ నాయకులు అన్నారు. వారు మాట్లాడుతూ.. గోలేటి ఏరియా వర్క్ షాప్‌కు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు బుధవారం ఏరియాలో జీఎం విజయభాస్కర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఏరియా వర్క్ షాప్ మూసివేతకు ఏఐటీయూసీ నాయకులు కుట్ర చేస్తున్నారన్నారు.

## ఏక్తా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సన్మానం

**నిర్మల్, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ ముస్లిం ఏక్తా సోషల్ వెల్ఫేర్ సొసైటీ, అల్ అన్సర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్తంగా నిర్మల్ జిల్లా సీనియర్ రిపోర్టర్ వసీం షకిల్‌ను బుధవారం ఘనంగా సన్మానించాయి. 40 ఏళ్లుగా పాత్రికేయుడిగా సమాజ శ్రేయస్సు కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ గౌరవ అధ్యక్షులు హబీబ్ జిలాని, గౌరవ సభ్యులు అబ్దుల్ రహమాన్, అధ్యక్షులు ఇఫ్తాఖర్ అన్సారీ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభాస్ అలాంటోడే..

రెబల్ స్టార్ ప్రభాస్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న ఆయన. పాన్ ఇండియా స్టార్‌గా మంచి క్రేజ్ సంపాదించారు. ప్రభాస్ సినిమాల్లో ఒక ప్రత్యేకమైన విషయం ఏమిటంటే ఆయన ఫుడ్ అంటే ఎంతో ఇష్టం. షూటింగ్ సెట్‌లో ఉన్న ప్రతి ఒక్కరికి భోజనం పంపించడం ఆయనకు అలవాటే. ఈ మంచి అలవాటు ఆయనకు తన పెదనాన్న అయిన కృష్ణంరాజు గారినుంచి వచ్చింది అంటారు. ఎప్పుడూ మర్యాద, ఆతిథ్యాన్ని ప్రాముఖ్యంగా చూసే ప్రభాస్, సెట్‌లో ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి వంట భోజనం అందిస్తాడు. దీనిపై ఇప్పటికే అనేకమంది హీరోయిన్లు, టెక్నీషియన్లు ప్రశంసలు కురిపించారు. తాజాగా హీరోయిన్ దిశా పటానీ కూడా ప్రభాస్ గురించి ఒక ఇంటర్వ్యూలో ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించింది.దిశా మాట్లాడుతూ "కల్కి 2898 AD షూటింగ్ సమయంలో ప్రభాస్ చాలా కేర్ తీసుకున్నాడు. ప్రతిరోజూ తన ఇంటి నుంచి ఎంతో రుచికరమైన ఫుడ్ పంపించేవాడు. ఆ వంటలు చూసి ఎవరు కంట్రోల్ అవుతారు చెప్పండి! అందుకే నేనూ ఆ ఫుడ్‌ను మిస్ కాకుండా తినేదాన్ని. ఆ భోజనాల వల్ల నా డైట్ మొత్తం గందరగోళమైంది." అంటూ నవ్వుతూ చెప్పింది.ఇది ఒక్క దిశా పటానీకి మాత్రమే కాదు. ఇంతకు ముందు అనుష్క, శ్రద్ధా కపూర్, పూజా హెగ్డే వంటి హీరోయిన్‌లు కూడా ప్రభాస్ పంపించిన ఫుడ్ గురించి సోషల్ మీడియాలో చాలాసార్లు చెప్పకున్నారు. వారు పంచుకున్న వీడియోలు అప్పట్లో వైరల్ అయ్యాయి.ఇటీవల శృతిహాసన్ కూడా "సలార్" షూటింగ్ సమయంలో ప్రభాస్ పంపించిన ఫుడ్ గురించి వీడియో తీసి సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఆ వీడియో కూడా విపరీతంగా వైరల్ అయింది. ప్రభాస్ తన సహనటులకు, టీం సభ్యులకు చూపించే ఆతిథ్యం చూసి ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోతారు. ఆయనకు భోజనం అంటే ప్రేమ మాత్రమే కాదు, ఇతరులకు పంచడం కూడా ఒక ఆనందం. అందుకే ఆయనతో పనిచేసిన వారు అందరూ "ప్రభాస్ అంటే గోల్డెన్ హార్ట్ పర్సన్" అంటుంటారు.ఇక ప్రస్తుతం ప్రభాస్ "కల్కి 2898 AD" సీక్వెల్‌తో పాటు మరికొన్ని పెద్ద ప్రాజెక్టులపై పని చేస్తున్నాడు. అభిమానులు ఆయన నుంచి మరిన్ని అద్భుతమైన సినిమాలు చూడాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



## చికిరి అంటూ పెద్ది మూవీ ఫస్ట్ సింగిల్ ప్రోమో?

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, డైరెక్టర్ బుచ్చిబాబు సనా దర్శకత్వంలో పెద్ది మూవీ రాబోతున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా మార్చి 27వ తేదీన రామ్ చరణ్ పుట్టిన రోజు సందర్భంగా థియేటర్లలో సందడి చేయనుంది. ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైంది. దీనికి సంబంధించిన ఫస్ట్ లుక్, గ్లింప్స్ అన్ని కూడా ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి. అయితే తాజాగా పెద్దిపై కీలక అప్డేట్‌ను చిత్ర యూనిట్ ప్రకటించింది. పెద్ద మూవీ ఫస్ట్ సింగిల్ త్వరలోనే రాబోతున్నట్లు ఇటీవల ప్రకటించిన చిత్ర యూనిట్ డేట్‌ను ఫిక్స్ చేయలేదు. అయితే తాజాగా దానిపై క్లారిటీ ఇచ్చింది. చికిరి అంటూ సాగే ఫస్ట్ సింగిల్ ప్రోమోను ఇప్పుడు విడుదల చేయగా.. నవంబర్ 7వ తేదీన ఫుల్ సాంగ్‌ను విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. అయితే ఈ సినిమాకు ఏ.ఆర్. రెహమాన్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఇందులో రామ్ చరణ్‌కు జోడీగా బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. అయితే ఈ ప్రోమోలో కేవలం రామ్ చరణ్ అద్భుతమైన స్టెప్‌తో కనిపించారు. అలాగే మ్యూజిక్ కూడా అదిరిపోయిందని నెటిజన్లు అంటున్నారు. ప్రోమో ఇలా ఉంటే.. ఫుల్ సాంగ్ ఎలా ఉంటుందా? అని నెటిజన్లు ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తున్నారు.



## బాలయ్య ఫ్యాన్స్ టెన్షన్ టెన్షన్

నందమూరి నటసింహం బాలకృష్ణ హీరోగా ఇప్పుడు తన బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీనుతో భారీ చిత్రం "అఖండ 2" చేస్తున్న సంగతి తెలిసిందే. మంచి హైప్ ఉన్న ఈ సినిమా రిలీజ్ అయ్యేందుకు ఇప్పుడు గడువు కూడా దగ్గరకు వచ్చేస్తుంది.కేవలం ఈ నెల మాత్రమే వ్యవధి ఉన్న ఈ సినిమా నుంచి మేకర్స్ ఇంకా ఒక్క సాంగ్ కూడా విడుదల చేయకపోవడం అలాగే ప్రమోషన్స్ లాంటివి కూడా స్టార్ట్ చేయకపోవడంతో బాలయ్య అభిమానులు కొంచెం టెన్షన్ గానే ఉన్నారు.మంచి కంటెంట్ పాన్ ఇండియా ఆడియెన్స్ కనెక్ట్ అయ్యే ఎలిమెంట్స్ పుష్కలంగా ఉన్న ఈ సినిమాకి ఈ గడువు చాలా కీలకం ఈలోపే ఫస్ట్ సింగిల్ లాంటిది వచ్చేసి ఉంటే ఈపాటికే మరింత బజ్ ఉండి ఉండేది. అయినప్పటికీ జాప్యం నెలకొనడంతో బాలయ్య ఫ్యాన్స్ కొంచెం టెన్షన్ గానే ఉన్నారు. మరి మేకర్స్ ఇవన్నీ ఎప్పుడు స్టార్ట్ చేస్తారో చూడాలి. ఇక ఈ సినిమాకి థమన్ సంగీతం అందిస్తున్నాడు అలాగే 14 రీల్ ప్లస్ వారు నిర్మాణం వహిస్తున్న ఈ సినిమా ఈ డిసెంబర్ 5న గ్రాండ్ గా విడుదల కాబోతోంది.



## హాట్ ఫోజుల్లో నేహా శెట్టి..

డీజే టిల్లు ఫేమ్ నేహా శెట్టి సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ హాట్ ఫోజుల్లో ఉన్న ఫొటోలను షేర్ చేస్తుంటుంది. టాలీవుడ్ ఇండస్ట్రీలో రాధికగా ఫుల్ ఫేమస్ అయ్యిన తెలుగులో వరుస అవకాశాలు అందుకుంటారని అనుకున్నారంతా. తర్వాత గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రంలో నటించింది. అలాగే టిల్లు స్క్వేర్ సినిమాలో చిన్న పాత్రలో నటించింది. ఇక ఇప్పుడు సినిమాల్లో సైలెంట్ అయింది ఈ అమ్మడు. గ్లామర్ ఫోజులతో రచ్చ చేసినప్పటికీ ఆఫర్స్ మాత్రం రావడం లేదు. తాజాగా హాట్ ఫోజుల్లో వాటిని సోషల్ మీడియాలో షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతున్నాయి. రాధిక హాట్‌గా ఉందని కుర్రాళ్లు చూసి ఈమె అందానికి ఫిదా అవుతున్నారు.







# ఉసిరి

ఉసిరికాయలు ఈ సీజన్‌లో ఎక్కువగా దొరుకుతాయి. మన శరీరానికి ఉసిరి చేసే మేలు అంతా ఇంతా కాదు. పులుపుని ఇంటిపేరుగా చేసుకున్న ఉసిరిని కొంచెం కొంచెం కొరికి తింటూ మధ్య మధ్యలో నీళ్లు తాగుతుంటే భలే బాగుంటుంది. ఉసిరితో వెరైటీ వంటలు చేస్తే.. ఆ రుచికి ఎవరికైనా నోరూరాల్సిందే. అందుకే మీకోసం ఉసిరి స్పెషల్స్..

## ఉసిరి జామ్

**కావల్సినవి**

ఉసిరి తురుము: ఒక కప్పు
నీళ్ళు: పావు కప్పు
చక్కెర: ఒకటిన్నర కప్పు
యాలకుల పొడి: అర టీస్పూను
దాల్చిన చెక్క: మీడియం సైజు ముక్క

**తయారీ**

అడుగు మందంగా ఉన్న గిన్నెలో ఉసిరి తురుము, చక్కెర , నీళ్ళు తీసుకొని.. చక్కెర కరిగే వరకు ఉడికించాలి. లేత తీగపాకం వచ్చే ముందు మంట తగ్గించి యాలకుల పొడి, దాల్చిన చెక్క వేసి మరో మూడు నిమిషాలు ఉంచాలి. తర్వాత గిన్నెను దించేయాలి. ఇపుడు మిశ్రమం చల్లారిన తర్వాత దాల్చిన చెక్క తీసేసి, గాజు సీసాలో పోసి ఫ్రిజ్‌లో పెట్టాలి. దీనిని కావాల్సినపుడు బ్రెడ్‌తో తినోచ్చు. అంతేకాకుండా పరగడుపున అర టీస్పూన్ డైరెక్ట్ తీసుకున్నా కూడా ఆరోగ్యానికి మంచిది.



## ఉసిరి రసం

**కావల్సినవి**

ఉసిరికాయలు: 6 , పసుపు: అర టీస్పూను, ఉప్పు : తగినంత, టొమోటో (పెద్దది) : 1, అల్లం ముక్కలు : పావు టీస్పూన్, పుదీనా ఆకులు : 10 - 15, కొత్తిమీర : కొంచెం, పచ్చిమిర్చి: 2 , మిరియాలు: అరటీస్పూను, జీలకర్ర: ఒక టీస్పూను, కరివేపాకు: రెండు రెబ్బలు, ఇంగువ: చిటికెడు, ఆవాలు : ఒక టీస్పూను, నూనె: 2 టీస్పూన్లు, ఎండుమిర్చి : 2

**తయారీ**

ముందు గిన్నెలో రెండు కప్పులు నీళ్లు, ఉసిరి కాయలు వేసి తక్కువ మంటపై ఉడికించి పక్కన పెట్టుకోవాలి. టొమోటో, అల్లం, పుదీన ఆకులు, కొత్తిమీర, పచ్చిమిర్చి, జీలకర్ర, మిరియాలు కలిపి మెత్తగా పేస్ట్ చేయాలి. ఇపుడు ముందే ఉడికిన ఉసిరి కాయల్లో ఇంకొన్ని నీళ్లు, పసుపు వేసి తక్కువ మంటపై మళ్లీ ఉడికించాలి. అందులో ముందు చేసుకున్న పేస్ట్, తగినంత ఉప్పు వేసి కలపాలి. కావాలనుకుంటే ఇంకొన్ని నీళ్లు పోసుకుని ఉసిరి కాయలు తెర్లిన తర్వాత దించేయాలి. ఇపుడు పాన్‌లో నూనె వేడిచేసి ఆవాలు, ఇంగువ, ఎండుమిర్చి వేసి తాలింపు పెట్టి ఉసిరి రసంలో కలపాలి.



## ఉసిరి క్యాండీ

**కావాల్సినవి**

ఉసిరి కాయలు : కిలో, బీట్‌రూట్ : సగం గడ్డ (ఇది కలర్ కోసం.., చక్కెర : 3 కప్పులు, ఉప్పు : 1 టీస్పూన్ మిరియాలు: 1 టీస్పూన్, బ్లాక్ సాల్ట్ : 1టీస్పూన్

**తయారీ**

ఉసిరి కాయలు మరీ పచ్చిగా కాకుండా కొంచెం పసుపు రంగు వచ్చినవి తీసుకోవాలి. వాటిని బాగి కడిగి తురమాలి. ఇపుడు ఒక గిన్నెలో ఉసిరి తురుము, బీట్‌రూట్ రసం, చక్కెర , బ్లాక్ సాల్ట్, ఉప్పు, మిరియాలు వేసి బాగా కలపాలి. ఇపుడు ఆ మిశ్రమాన్ని వెడల్పాటి ప్లేటులో పోసి నాలుగైదు రోజులు ఎండలో పెట్టాలి (తడి పోయే వరకు). బాగా ఎండి డ్రై అయిన తర్వాత గాజు సీసాలో పెట్టుకుంటే సంవత్సరం పాటు నిల్వ ఉంటాయి.



## ఉసిరి, క్యారెట్ జ్యూస్



**కావాల్సినవి**

ఉసిరి కాయలు : 2
క్యారెట్ : 2
దానిమ్మ గింజలు : అర కప్పు
అల్లం : కొంచెం
తేనె : 1 టేబుల్ స్పూన్

**తయారీ**

ఉసిరికాయలు గింజలు తీసి ముక్కలు చేయాలి. ఇపుడు క్యారెట్ ముక్కలు, ఉసిరి, దానిమ్మ గింజలు, అల్లం కలిపి మెత్తగా మిక్సీ పట్టాలి. ఈ మిశ్రమంలో కావాలనుకుంటే కొంచెం నీళ్లు పోసుకోవచ్చు. జ్యూస్ అయిన తర్వాత తేనె కలిపి సర్వ్ చేయాలి. బ్రేక్‌ఫాస్ట్‌లో గానీ, స్నాక్‌గా గానీ ఈ జ్యూస్ తాగొచ్చు. పిల్లలకు చాలా మంచిది.

## ఉసిరి పచ్చడి

**కావాల్సినవి**

ఉసిరి కాయలు : 100 గ్రాములు (గింజెలు తీసేసి ముక్కలు చేయాలి)
మెంతులు: 1 టీస్పూన్
ఆవాలు : 1 టీస్పూన్
కారం : 1 టీస్పూన్
ఇంగువ : కొంచెం
ఉప్పు : తగినంత
నూనె : 2 టీస్పూన్లు
పసుపు : కొంచెం

**తయారీ**

ఉసిరికాయల్ని ఉడికించి గింజలు తీసేయాలి. పాన్‌లో నూనె వేడి చేసి ఆవాలు, మెంతులు, ఇంగువ, కారం, పసుపు వేసి వేయించాలి. తర్వాత అందులో ఉడికించిన ఉసిరికాయ ముక్కలు వేసి బాగా కలిపి ఐదు నిమిషాల తర్వాత దించేయాలి. ఈ పచ్చడి రెండు వారాలు నిల్వ ఉంటుంది. అన్నంలో గానీ, సాంబార్‌తో సైడ్ డిష్‌గా బాగుంటుంది.





- ఎకరాకు ఏడు క్వింటాళ్లే
- పంట కొనుగోళ్లలో కుదింపు
- ఏడు క్వింటాళ్లు మించితే ధ్రువీకరణ
- సరికొత్త నిబంధనతో ఇబ్బందులు
- దిగుబడి అంచనాల తగ్గింపుతో నష్టం..
- కేంద్ర ప్రభుత్వ తీరుపై రైతుల ఆగ్రహం
- కపాస్ కిసాన్ యాప్‌తో ఇబ్బందులు
- పూటకో నిబంధనతో రైతులకు తప్పని తిప్పలు

# పత్తి కొనుగోళ్లలో.. సీసీఐ మెలిక

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

**పత్తి రైతుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. అతివృష్టి, అనావృష్టిని తట్టుకొని పంటను కాపాడుకున్న పత్తి అమ్ముకోవడానికి ఇబ్బందులు తప్పడం లేదు. జిల్లాలో పత్తి రైతులు అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షాలకు నష్టాన్ని చవిచూడగా, పంట చేతికొచ్చే దశలో మొంథా తుఫాన్ కూడా కలవరపెట్టి పోయింది. మిగిలిన పత్తి దిగుబడిపై ఆశలు పెంచుకున్న రైతులకు నిబంధనల కత్తి మెడపై వేలాడుతోంది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకుని మద్దతు ధర పొందవచ్చని ఆశపడ్డా నిరాశే మిగిలింది. సీసీఐ కొనుగోళ్లలో కొర్రీలు పెడుతుండడంతో రైతులు దళారులే దిక్కా అనే అయోమయ పరిస్థితిలో పడ్డారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) రోజుకో నిబంధనలతో రైతులను ఇబ్బందులపాలు చేస్తోంది. ఇప్పటి దాకా కపాస్ కిసాన్ యాప్‌లో నమోదైన పంటకు మాత్రమే కొంటామని మెలికపెట్టగా తాజాగా ఎకరాకు ఏడు క్వింటాళ్ల పత్తి మాత్రమే కొంటామని స్పష్టం చేసింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.**

పత్తి రైతుల కష్టాలు వర్ణనాతీ తంగా మారాయి. అతివృష్టి, అనావృష్టిని తట్టుకొని పంటను కాపాడుకున్న పత్తి అమ్ముకోవడానికి ఇబ్బందులు తప్పడం లేదు. జిల్లాలో పత్తి రైతులు అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షాలకు నష్టాన్ని చవి చూడగా, పంట చేతికొచ్చే దశలో మొంథా తుఫాన్ కూడా కలవరపెట్టి పోయింది. మిగిలిన పత్తి దిగుబడిపై ఆశలు పెంచుకున్న రైతులకు నిబంధనల కత్తి మెడపై వేలాడు తోంది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకుని మద్ద తు ధర పొందవచ్చని ఆశపడ్డ నిరాశ మిగిలింది. సీసీఐ కొనుగోళ్లలో కొర్రీలు పెడుతుండడంతో రైతులు మళ్లీ దళారులే దిక్కా అనే అయోమయ పరిస్థితిలో పడ్డారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండి యా (సీసీఐ) రోజుకో నిబంధనలతో రైతులను ఇబ్బందులపాలు చేస్తోంది. ఇప్పటి దాకా కపాస్ కిసాన్ యాప్‌లో నమోదైన పంటకు మాత్రమే కొంటామని మెలికపెట్టగా తాజాగా ఎకరాకు ఏడు క్వింటాళ్ల పత్తి మాత్రమే కొంటామని స్పష్టం చేసింది. ఇప్పటి వరకు సీసీఐ కేంద్రాల్లో ఎకరానికి 12 క్వింటాళ్ల వరకు పత్తిని అమ్ముకునే వెసులు బాటు ఉంది. ప్రస్తుతం ఐదు క్వింటాళ్లు తగ్గించింది. తేమ, నాణ్యత పేరిట పెట్టే కొర్రిలతో ఇబ్బందులు పడుతున్న రైతులకు కొత్త నిబంధన శాపంగా మారింది. దిగుబడి ఎక్కువ వచ్చిన రైతులు తప్పని పరిస్థితుల్లో దళారులు, ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**రోజుకో నిబంధన..**

సీసీఐ రోజుకో నిబంధన తీసుకురావడం వల్ల రై తులు అయోమయానికి గురవుతున్నారు. జిల్లాలో ఈ ఏడాది 3.30 లక్షల ఎకరాలు పత్తి వేసినట్లు వ్యవసాయశాఖ అధికారులు నివేదికల్లో వెల్లడించారు. కాగా అకాల వర్షాలు, మొంథా తుఫాన్ వరదలతో పత్తికి భారీగా నష్టం వాటిల్లింది. జిల్లాలో సుమారు 10వేల ఎకరాల్లో నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. అకాల వర్షాల వల్ల ఎకరాకు దిగుబడి తగ్గితే 8 క్వింటాళ్లుగా వస్తుందని ప్రాథమికంగా అంచనా వేశారు. జిల్లాలో ఈ ఏడాది 38 లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుం దని ఉన్నతా ధికారులు ఇచ్చిన నివేదికల ఆధారంగా12 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం డిక్లరేషన్ ఇచ్చింది. ఇప్పుడు 7 క్వింటాళ్లు అని సీసీఐ ప్రకటిం చడంపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రికి లేఖ రాశారు. దీంతో పాటు అకాల వర్షాలను దృష్టిలో పెట్టుకొని 20 శాతం తేమ ఉన్నా సీసీఐ కొనుగోలు చేసే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని లేని పక్షంలో 6వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కొను గోళ్లు నిలిపి వేస్తామని తెలంగాణ జిన్నింగ్



మిల్లర్స్, ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రకటించింది.

**38 లక్షల క్వింటాళ్ల దిగుబడి..**

జిల్లాలో ఈ ఏడాది సాగు చేసిన పత్తి విస్తీర్ణం లో 38 లక్షల క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అధికా రులు అంచనా వేశారు. ఈ లెక్క ప్రకారం సీసీఐ జిల్లా వ్యాప్తంగా 24 సీసీఐ కొనుగోలు కేంద్రాలను జిన్నింగ్ మిల్లుల్లో ఏర్పాటు చేసేందుకు నోటిఫై చేశారు. గురువారం నుంచి జిల్లాలో సీసీఐ పత్తి కొనుగోళ్లు చేపట్టనుంది. ఈ ఏడాది రైతులు పత్తి అమ్ముకు నేందుకు స్లాట్ బుకింగ్ పద్ధతి అమలు చేస్తున్నారు. ఏ రైతు పత్తిని సీసీఐ కేంద్రంలో అమ్ముకోవాలని అనుకుంటాడో 2,3 రోజుల ముందు ఆన్‌లైన్‌లో స్లాట్‌బుక్ చేసుకోవాలి. దీంతో రైతులు సీసీఐ కేంద్రాల వద్ద వేచి చూసే అవసరం ఉండదు.

## నిజాం నాటి స్ప్రింగ్ ఆనకట్టకు ఆదరణ కరువు

**బెజ్జూర్, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మత్తడి స్ప్రింగ్‌గాని కట్టకు మరమ్మత్తులు కరువయ్యాయి. బెజ్జూరు మండల రైతులకు వరప్రసాదిని పేరొందిన మత్తడి త్తడి స్ప్రింగ్ గాని నేడు ఇసుక నిండిపోవడంతో నీరు నిలవలేక పోతుంది. బెజ్జూరు శివారులోని సుమారు 790 ఎకరాలకు నీరు అందించాలనే ఉద్దేశంతో 1905 సంవత్సరంలో నిజాం ప్రభుత్వం మత్తడి స్ప్రింగ్ గాని కట్ట నిర్మించింది. మత్తడి స్ప్రింగ్ గాని కట్ట వల్ల రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుండేది. ఈ స్ప్రింగ్ గాని కట్ట వల్ల ఒక కాలువ పంట పొలాలకు, మరో కాలువ ప్రజల కోసం వాగులకు నీటిని వదులుతున్నారు. ఈ స్ప్రింగ్ గాని కట్టలో ఇసుక నిండి ఉండడంతో నీరు నిలవలేక పోతుంది. ముత్తడి వల్ల వస్తున్న నీరు వృధాగా పోతుంది. ఈ ఏడాది వర్షాలు అధికంగా కురవడంతో నీరు వృధాగా పోతుంది. మత్తడి కట్ట లోపలి భాగంలో ఇసుక నిండి పోయింది. ఈ స్ప్రింగ్ గాని కట్ట వల్ల కాలువలను పిచ్చి మొక్కలతో నిండిపోయాయి. ఈ స్ప్రింగ్ గాని కట్టలు ఇసుక నిండిపోవడం, కాలువలు సక్రమంగా లేకపోవడం వల్ల రైతుల ఇబ్బంది పడుతున్నారు. బెజ్జూర్ మండల కేంద్రానికి అత్తడి స్ప్రింగ్ గానికట్ట సుమారు ఐదు కిలో మీటర్ల దూరంలో ఉంది. మండల కేంద్రానికి కూత వేట దూరంలో ఉన్న మ త్తడి స్ప్రింగ్ గాని కట్టపై నీటి పారుదల శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆయకట్టు రైతులు ఆ వేదన వ్యక్తం చేస్తున్నారు. మత్తడి స్ప్రింగ్ గాని కట్టలోని ఇసుకను తొలగించి, కాలువలకు మరమ్మత్తులు చేపట్టాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. ఈ విషయమే కాగజ్ నగర్ నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అజయ్ ని సంప్రదించగా.. త్వరలో పరిశీలించి, స్ప్రింగ్ గాని కట్టకు అవసరమైన మరమ్మత్తుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు.



## నమ్మించి బురిడీ కొట్టించిన వ్యక్తిపై కేసు నమోదు

**ఇచ్చోడ, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**

దళితబంధు పథకం కింద రూ.10 లక్షల ఇప్పిస్తానని చెప్పి రూ.2.50 లక్షలు తీసుకొని బురిడీ కొట్టించిన వ్యక్తిపై బుధవారం చీటింగ్ కేసు నమోదు చేసినట్లు సీఐ బి. రాజు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని తలమద్రి గ్రామానికి చెందిన అన్కనపల్లి సుమన్ నుంచి అదే గ్రామానికి చెందిన దాసరి భాస్కర్ 2022 సంవత్సరంలో దళితబంధు పథకం ఇప్పిస్తానని చెప్పి తన వద్ద నుంచి రూ.2.50 లక్షలు తీసుకున్నాడన్నారు. తనకు దళితబంధు రానందున తాను ఇచ్చిన డబ్బులు తిరిగి ఇస్తానని నమ్మించాడన్నారు. డబ్బుల గురించి అడుగగా.. కాలయాపన చేస్తూ డబ్బులు ఇవ్వకుండా మోసగిస్తున్నాడు. న్నారు. ఈనెల 4న భాస్కర్‌పై ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో చీ టింగ్ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

## సమాచార వ్యవస్థను బలోపేతం చేసుకోవాలి

**ఆదిలాబాద్, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**

డయల్ 100 సిబ్బంది పటిష్టమైన సమాచార వ్యవస్థను సొంతంగా నిర్మించుకోవాలని ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. బుధవారం ఆదిలాబాద్‌లోని పోలీస్ హెడ్‌క్వాటర్స్‌లో బ్లూ కోర్ట్, డయల్ 100 సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రామాలు, మండలాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరిగిన, మాదకద్రవ్యాలు, గంజాయి, గేమింగ్, గాంబ్లింగ్ వంటి వాటాపై వెంటనే సమాచారం అందేలా వ్యవస్థను బలోపేతం చేసుకోవాలని అన్నారు. రాత్రి వేళ గస్తీ పెంచి ఆర్థిక నేరాలను అరికట్టాలని, అనుమానాస్పద వ్యక్తుల వేలిముద్రలను తనిఖీ చేయాలని సూచించారు. మండలాల్లో ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. రానున్న రోజుల్లో ప్రతి ఒక్క గ్రామాన్ని సందర్శించి డయల్ 100 సేవలు, పోలీస్ అక్క, ఆపరేషన్ జ్వాలా, సైబర్ క్రైమ్, రోడ్ సేఫ్టీ, షీ టీం భరోసా, మెసేజ్ యువర్ ఎస్పీ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో డీసీఆర్బీ ఎస్ఐ నరేశ్, పీసీఆర్ ఆర్ఎస్ఐ విజయ్ పాల్గొన్నారు.





# గూడెం గుట్టపై కార్తీక పౌర్ణమి పరవశం

- వైభవంగా కార్తీక పౌర్ణమి మహా జాతర
- సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు
- స్వామి దర్శనానికి వేలాది తరలివచ్చిన భక్తులు
- పోలీసుల భారీ బందోబస్తు ■ నిత్యం పర్యావేక్షణ

**దండేపల్లి, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం గూడెం శ్రీరమా సహిత సత్యనారాయణస్వామి దేవస్థానంలో బుధవారం కార్తీక పౌర్ణమి మహాజాతర కన్నుల పండువగా జరిగింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా రాష్ట్రంలో నలుమూలల నుంచి ఉదయం నుంచి భక్తులు కుటుంబసమేతంగా దేవస్థానానికి తరలివచ్చి సత్యదేవుడిని దర్శించుకున్నారు. దీంతో ఆలయ ప్రాంగణమంతా భక్తజనంతో నిండింది. ముందుగా గోదావరి నదిలో భక్తులు కార్తీక స్నానాలు ఆచరించి, కార్తీక దీపారాధన చేస్తూ మొక్కులు చెల్లించుకున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో గుట్ట కింద నుంచి ఘాట్‌రోడ్డు ద్వారా భక్తులు వెళ్లే మార్గంలో షామియానాలు, చల్లని తాగునీరు ఏర్పాటు చేశారు. భక్తులు దర్శనానికి ఇబ్బంది కలగకుండా బారీకేడ్లు ఏర్పాటు చేశారు. వేద పండితులు, అర్చకులు స్వామి వారికి నిత్యఅభిషేకాలు, పంచామృత అభిషేకం, మహాహారతి, మంత్ర పుష్పం, మహాపూర్ణాహుతి నిర్వహించారు.

**మొక్కులు చెల్లించుకున్న భక్తజనం...**
మహిళలు భక్తిశ్రద్ధలతో దేవాలయాల్లో కార్తీక పూజలు నిర్వహించారు. సత్యనారాయణస్వామి, అయ్యప్పస్వామి, సాయి బాబా తదితర ఆలయాలను సందర్శించి కార్తీక ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం ప్రాంగణంలో రాగి చెట్టు వద్ద భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

**సత్యదేవుడిని దర్శించుకున్న ప్రముఖులు..**
కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని గూడెం దేవాలయంలో మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాస్‌రావు దంపతులు, మంచిర్యాల డీసీపీ భాస్కర్ దంపతులు కార్తీక వ్రతాలను ఆచరించి, సత్యదేవుడికి ప్రత్యేక పూజలు చేశారు. జగిత్యాల జిల్లా అదనపు న్యాయమూర్తి నారాయణ, మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, ఏసీపీ ప్రకాష్ సత్యదేవుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు.

**సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు...**
సత్యనారాయణ స్వామి ఆలయంలో సుమారు 1300లకు పైగా దంపతులతో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు ఆచరించారు. దేవస్థానం ప్రధాన ఆలయంలో, కింది వ్రత మండపంలోనే కాకుండా మరో వ్రత మండపం ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తి శ్రద్ధలతో సామూహి క వ్రతాలు ఘనంగా నిర్వహించారు.

**భారీ పోలీసు బందోబస్తు...**
ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఆదేశాల మేరకు ఏసీపీ ప్రకాష్, లక్షెటిపేట సీఐ రమణమూర్తి, దండేపల్లి ఎస్ఐ తహసీనోద్దీన్ ఆధ్వర్యంలో దేవాలయం, గోదావరి తీరం, ఆలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసు అధికారులు పర్యవేక్షించారు. గోదావరి తీరం వద్ద గజ ఈతగాల్లను కూడా ఏర్పాటు చేశారు.

**అయ్యప్ప మాలధారణ..**
అయ్యప్ప స్వామి ఆలయంలో 450 మంది భక్తులు ఆలయానికి చేరుకొని ఆలయ వ్యవస్థాపకులు గురు స్వామి చక్రవర్తులు పురుషోత్తమచార్యులతో మాలధారణ స్వీకరించారు.










# సంక్షేమమే గెలిపిస్తుంది

- కాంగ్రెస్ వైపే జూబ్లీహిల్స్ ఓటర్లు..
- రెండేళ్ల అభివృద్ధిని ప్రజలు గుర్తిస్తున్నారు
- పదేళ్లలో ఎంత దోచుకున్నరో అందరికీ తెలుసు
- ఓటమి భయంతోనే బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం
- జూబ్లీహిల్స్‌లో గెలుపు నవీన్ యాదవ్‌దే
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్, నవంబర్ 5 (ప్రభాత సమాచారం)**
రెండేళ్లలో ప్రజాప్రభుత్వం అనేక అభివృద్ధి పనులు చేసింది. పదేళ్ల రాక్షస పాలనలో నలిగిపోతున్న తెలంగాణ సంకెళ్లు తెంపింది. ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారు. సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అను భవిస్తున్నారు. గులాబీ పాలనలో చేసిన అప్పులు చెల్లిస్తూనే, రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన హామీలను నెరవేరుస్తోంది. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తే సంబురం వేస్తోంది. వారే స్వచ్ఛందంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపిస్తామని చెప్పడం ప్రజాప్రభుత్వ పాలన తీరుకు అద్దం పడుతోదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఆయన విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అధిష్టానం అప్పగించిన పనిని నిబద్ధతతో పూర్తి చేసేందుకు శక్తి వంచనలేకుండా కృషి చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఎర్రగడ్డ డివిజన్‌లోని ఆనంద్‌నగర్, బంజారానగర్, ఛత్రపతి శివాజీనగర్‌లలో ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్‌తో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలసి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజలు ముందే ఫిక్స్ అయ్యారని, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 25 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుస్తాడని చెప్పారు. కాంగ్రెస్‌కు ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూడలేకే బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని, పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారో చెప్పాలని వారు ప్రశ్నించారు. నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అడుగడుగున అబివృద్ధి జరుగుతుందని వివరించారు.